The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును


సం॥చందారూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn. THURSDAY 25-10-1934	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

103.499

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ ఆశ్వీయుజ బ॥ ౩ గురువారము ౨౦-౧-౪౪ఫ. { సంచిక ౪౬

పీల్ఖానా వాస్తవ్యులు

వీరు గత ౫ వత్సరములనుండి తామసపూజలను వర్జించి, సాత్వికపూజలజేయుచున్నారు.



జీవరక్షా మండలివారి ప్రబోధమువలన నీ దిగువ జేర్కొనిన బస్తీలవారు సాత్వికపూజలజేయ నారంభించినారు.
౧. ఖైరతాబాదు, ౨. పీల్ఖానా గౌలీగుడా, ౩. అక్బరజాబాజారు, ౪. గోషాకట్, ౫. బెస్తాగుడా,
౬. చింతలగూండా, ౭. బమ్మీర్వాడీ, [యాకత్పుర] ౮. విక్టోట్, ౯. కలాశిగుడా, ౧౦. గౌలీపురా,
౧౧. సుల్తాన్‌పురా, ౧౨. మడ్‌ఫోర్ట్, ౧౩. ఘాన్‌మండి, ౧౪. పుస్మాన్‌పురా, ౧౫. అబ్దుల్లారిసాలా,
౧౬. గొల్లగుడా, ౧౭. పంచముఖి హనుమాన్‌బస్తీ, ౧౮. పురానాహవేలీ గారదబస్తీ,
౧౯. జంగమబస్తీ, (పుస్మాన్‌శాహి) ౨౦. కొత్త బస్తీ, (అల్వాంకపాక) ౨౧. పాతబస్తీ, (అల్వాంకపాక)
౨౨. అంధేరిబావలీ మున్నగునవి యనేకబస్తీలుగలవు.

ఇట్లు:—పాటిబండ్ల వేంకటసుబ్బయ్య చౌదరి,
హైద్రాబాదు జీవరక్షాప్రచారకమండలి ప్రచారకుడు.

కీర్తిశేషులైన
అక్కుంశెల సుబ్బాశాస్త్రులవారు

రచయితలు:-- వెల్లాల శివరామశర్మగారు

వీరు మహోన్నతవంశమునకు చెందిన శ్రీనిజాం రాష్ట్రములో చేరిన ఆలంపురసంస్థానమందలి కృష్ణా తుంగభద్రానదుల సంగమ స్థలంబునకు సమీపమునను పెండ్లిమర్రి గ్రామమునందు, ఆశ్వలాయనసూత్రులైన అక్కుంశెల శంకరశాస్త్రులవారికి పుత్రులై దాదాపు శా. శ. ౧౭౮౯ లేక ౧౮౬౭ లో జన్మించిరి. ములకనాటి తెగలోచేరిన వైదికులు కౌశికసగోత్రులు, ఆపస్తంబసూత్రులు. వీరు శైశవంబున తల్లిదండ్రులచే జాతకర్మాదివిధ శాస్త్రోచిత సంస్కారంబుల నొంది క్రమముగ నుపనయనసంస్కారంబును పొందినవారై పండితులగు తమ తండ్రిగారి వద్దనే సాంగవేదాధ్యయనముఁ జేయుచుండగనే పదునెనిమిదవ యేట వివాహమైనది. అటుపైన తండ్రిగారియొద్ద తర్కశాస్త్రముఁ బ్రారంభించి, ముక్తావళి జరుగుచుండగనే, తండ్రిగారు పరలోకగతులైరి. తదనంతర నాలుగుమాసములకు గద్వాల సంస్థానమందు కార్తీకమాసములో సంభావన పుచ్చుకొనుటకై శ్రీ॥ మా తండ్రిగారు సంభావన, మాకిండు" నిత్యరాగా వచ్చుటకు పరిభవుల ..పులికి ముట్టి మేకవలెఁ బట్టీరాన మీతండ్రిగారంతపండితులైన వెనుక నాసంభావననిచ్చుదము గాని, యీనాటి తెలియకుండు వచ్చుట జరుగదని" ఖండితముగాఁ జెప్పిరి. అంతట వీరు సంభావనకొరకై నే గ్రామమునకేగిరి, పసిపిల్లలగు తమ్ము లను, గర్భవతియగు భార్యను మాసులిచ్చుకు వల్లెనవదలి, యె వ్వరికిం జెప్పక నే కాశికి బయలుదేరిరి.

అయిదుమాసములకష్టానంతరము కాశింజేరి, యీనాటి కీ(ప్రసిద్ధులలో నగ్రగణ్యులగు చంద్రనారాయణ భట్టాచా ర్యులయొద్ద నతేకలు చదువుచుండ, వారితోబాటు పెల్లి ప్రతి దినముఁ బాఠము వినివచ్చుచుండిరి. ఇట్లే పదునైదు దినములు జరిగినవెనుక, గురువులవారొకనాఁడు, "నీదేదేశమోయి? నీపేర ఱు?" అని వీరినడుగ తమకథయంతయుఁ జెప్పిరి. నిన్న పాఠ మేమని విచారింపఁగా, వారు చెప్పినది చెప్పినట్లుగా, తు॰,చ॰ తప్పక యప్పగించిరి. దీనికర్థము బోధపడినదాయని విచారిం ప, సరిగా బోధపడలేదని చెప్పిరి. వీరిబుద్ధి కుశలతకు గురువు గారు మిక్కిలి సంతసించి వారి భోజనమునకు సహాయ్యముగా నే ర్పాటుచేసి, అత్యనుగ్రహమున. న్యాయవేదాంత మీమాం సాలంకారాది శాస్త్రములన్నియు పెనిమిది సంవత్సరములలో సంపూర్ణముగఁ జెప్పిరి. అటుపై స్వదేశమునకు, గురువాజ్ఞానం తరముచ్చునపుడు సరిగా గద్వాలసభకేవచ్చి యాసభలోని పండితమండలినెల్ల విద్యాశక్తిచే నొప్పించుచున్న మైసూరు ఆస్థాన విద్వదగ్రగణ్యులగు రామశాస్త్రులవారి ముఖ్యశిష్యు లగు ప్రతివాదిభయంకర అనంతాచార్యులు అనువారితో మూడుదినములు వాదముసల్పి, వారిని జయించి, నిండుసభలో శంకర చంద్రహారము నగారుపనాను మొదలగు బహుమతుల నొంది, యీనాటినుండి యాసేతు హిమాచలము ప్రసిద్ధిం జెంచి, గద్వాల వనపర్తి ఆత్మకూరు, జటప్రోలు మొదలగు సంస్థానములందు విద్వదగ్రగణ్యులై యుప్రయత్న లబ్ధ ములగు, గృహారామక్షేత్రాదుల గూర్చి స్వీకరించి కాలము గడుపుచుండిరి. ఏనాఁడు యాచినదు యెవ్వనికైన దుష్కృతకా రుష్యులకద్యంతము లేక వచ్చు పావనంబులిడుచు పలుశాస్త్రంబు లుపదేశించుచుండిరి. ఇంతియకాక, ఆనాడు వనప ర్తి సంస్థాన మహారాజపదవి నధిష్ఠించియుండిన, శ్రీమాన్ రా జారామేశ్వరరావు బహద్దరుగారికి శ్రీభాష్యముపదేశించి వారిచేతను, వారివారిచేతను, మిక్కిలి పూజింపఁబడుచు నప్పటిపండితుల లో నగ్రపూజ్యులైరి. వారెప్పుడైనను వెన్నెలపు దిపంచుకనం బుతెచ్చిరో, తామే పండితులలో నావే పరిభవింపఁబడుదుగ దా" యని శంకించుచుండిరట. కాని వారన్నఁడు శాస్త్రవా దములలోఁ బరాభవమందియుండరు.

వారు శ్రీబ్రహ్మసూత్రములకు శ్రీజగద్గురు శంకరాచా ర్యులవారు వ్రాసిన వ్యాఖ్యానము ఆధారముగ స్పష్టముగునట్లుగ వార్త్త్యాశ్రయములతో, "భాష్యార్థ రత్నమాల" యను గొప్ప గ్రంథమును రచించిరి. ఇదియేవిధము వ్రాసిన గ్రంథంబులన్ని యును ఈ గంథమాలయందే వనపర్తి సంస్థానము వారి దగ్గరనున్న పుస్తకములలో నున్నవి. ఇపుడు మరల ముద్రణాకారమున ప్రాకటితమై యున్నది. ఆగ్రంథము ప్రారంభించినటుల ఈ క్రింది శ్లోకములవలన తెలియఁగుచున్నది —

గ్రంథాది శ్లోకము

శ్లో॥ భువనైక నాథ్యచరితం
సూత్రకృతం చ ప్రణమ్య భాష్యకృతం
రచయతి బ్రహ్మశ్రోత్రి
రమ్యాం భాష్యార్థ రత్నమాలా మిదం.

మరియు గ్రంథమా...

శ్లో॥ ఆర్యావృత్తైరమలైః [NGRE & C]
ప్రకాశ బోధనతుష్ట్యా [M. BOMBA]

భాష్యార్థ రత్నమాలా
వైయాసికసూత్రజాల సంగ్రథితా
భగవతి కమలానంద
సమర్పితా జయతునిరవద్యా
శ్రీభాదరాయణోదిత
సూత్రార్థం భాష్యరత్న దీపేన
భగవత్పాదీయమిదం
భాస యతే నాపాఖిల మూర్ఖ్యధం
బోధాయతే వతేషాం
రచితా భాష్యార్థ రత్నమాలేయం.
సేయం హీరత్నమాలా
సుబ్రహ్మణ్యేన విరచితా ప్రజ్ఞాత్
నాయకమణి సహాకారా
ద్విరదకరదం ప్రకాశము పయాతు

ఈ గ్రంథము వ్రాయుచున్న సంగతి, మ॥ రా॥ శ్రీ వెంకోబనాయకనింగారికి తెలిసి వెంటనే యయ్యవారిపల్లెకు వెళ్లి యచ్చట శ్రీశాస్త్రులవారికి సపర్యలొ నర్చుచునినుండి సాయంతనాది సమయంబులందు భాష్యార్థ శ్రవణంబు నేయుచు, కొండిదినంబులగుండ శ్రీశాస్త్రులవారి ని తమతోఁబాటు వనపర్తికిఁ బ్రార్థించి పిలిచికొనిపోయి, గ్రంథము పరిసమాప్తి కాగానే, వీరికి బ్రహ్మరథము పట్టించి, యుత్సవముజరుపుటకుఁ బ్రయత్నించిరి. అప్పుడువీరు శ్రీనాయ కునిగారింబిలిచి, మీరెవరికి యాలోచన చెప్పిరి? ఇదితగదు మీరు చేయఁదలఁచిన గౌరవము, నాకో? లేక నాయందలివి ద్యకో? యనియడుగ ..విద్యకే" యని బదులుచెప్పిరి. అట్లైన చో నాగ్రంథమునందలి మీయిష్టము వచ్చినట్లుత్సవముఁ జే సికొనుఁడని, యాగ్రంథరాజంబు నొసంగిరి. ఆంతవట్టితమునే సరే సంతసించి, యాగ్రంథము నేనుగుమైనుంచి, యుత్సవ ముజరిపిరి. అకాలమునాడు గానన్నటు సెలవిచ్చిరిగాని. యీ కాలమువారైనచో తమకే గాక. తమ భార్యాపుత్రాదులకు సైతము బ్రహ్మరథముఁబట్టుఁడని కోరియుందురు.

ఈగ్రంథము చాల గొప్పదనుటంజేసి తమకు ముఖ్యులును సమర్థులునగు నాయకనింగారు తప్పనిసరిగా గ్రంథ ము నచ్చొత్తింపఁజాలరని శాస్త్రులవారు గ్రంథాంతమందు

శ్లో॥ నాయకమణి సహాకారా
ద్విరదకరదం ప్రకాశము పయాతు.

అని శ్లేషగా వ్రాసి ముగించిరి. నాయకనింగారు శా స్త్రులవారి అభిప్రాయముసారంబుగ వనపర్తిలోఁ దెలుగులిపి నీగ్రంథము నచ్చొత్తింపించి ప్రకటింపఁజేసిరి. ఆంధ్రరాష్ట్ర మందలి తటము మిక్కిలి ప్రసిద్ధిగాంచిన సుబ్బాత్రయములో వీరొకరు వీరివిషయమై పారంపర్యముగ వచ్చిన చిన్న సంగ తి వ్రాసి ముగించుచున్నాను.

సుబ్బాత్రయంబన అక్కుంశెల సుబ్బాశాస్త్రులు తిరి ఘళ్ల సుబ్బాశాస్త్రులు కుసుర్ల సుబ్బాశాస్త్రులును వీర లాకాలంబున న్యాయశాస్త్రంబును సంపూర్ణవారిడిలిగలవా రు. వీరి శాస్త్రమున జయించిన నారితరులులేరు

శ్రీశాస్త్రులగారు దివంగతులైనపిదప పదిపండ్రెండు సంవత్సరములకు, కీర్తిశేషులైన యస్మజ్జనకులు వెల్లాల సదాశి వశాస్త్రులవారు, కాశీకిఁ జనుచుఁబోయిన కాలమున వారిగురు వులగు మహామహోపాధ్యాయ మానవల్లి గంగాధరశాస్త్రుల వారిదెంతి నారము చదువునపుడు, అక్కుంశెలసుబ్బాశాస్త్రులవా రివిషయము రాగా, అస్మజ్జనకులు నేను వారి దౌహిత్రుడనని గురువుగారితోఁ జెప్పిరి. వెంటనే వారు పీఠమునుండిలేచి, స దాశివశాస్త్రులవారికిఁ బదపూర్వకము నమస్కారముఁ గావించిరట. శ్రీసదాశివశాస్త్రులవారు గురువులంజూచి, మీరే నాకు నమస్కరించుటేమి" యనియనఁగా ..ఆనమస్కారము నీకుగాదు, నిజముగా శ్రీసుబ్బాశాస్త్రులవారి యంశమున కు" యని సెలవిచ్చిరట. శ్రీసుబ్బాశాస్త్రులవారిపేరు విని నంతనే జగద్విఖ్యాత విద్వద్వరేణ్యులగు గంగాధర శాస్త్రు లవారే యిట్లాచరించినపుడు. సుబ్బాశాస్త్రులవారు, యింతటి యోగ్యులని నిరూపించి వ్రాయుటకు నాబోటి వానికుఁడు సమర్థుఁడా!

వారు వ్రాసిన భాష్యార్థరత్నమాలయొక్క విశేషములు వివి. అందు నాలుగధ్యాయములు ఉండును. ఆర్యావృత్త శ్లోకములు అది బ్రహ్మసూత్రభాష్యము పైన భాష్యము గ్రంథాది శ్లోకములు —

శ్లో॥ సుచరిత పరిపాక శుద్ధ సత్త్వ ప్రధానైః
ప్రశమిత శివభేదై ర్ముక్తి సంఘైరుపాస్యం
శ్రుతి శతమత కీర్తిం సచ్చిదానందమూర్తిం
పరమపురుష మాద్యం భావయే భిక్షువేషం.

గ్రంథాంత శ్లోకములు —

భగవత్పాదీయ మిదం భాష్యం
యే నాపఖిల మూర్ఖ్యధం
బోధాయతే న తేషాం రచితా
భాష్యార్థ రత్నమాలేయం
ఏతాం విలోక్య సుధియ స్తుష్యంతు
హాసంతు నాత్ర విహాసం।
సర్వజ్ఞ విరచితే వ్యపి మహా
నిబంధేషు యే తతోదృష్టా.

తుష్యంతువా న నా స్త్యా భక్త్యా
పరయా సమర్పితా మేతాం
మాలాం విలోక్య కృపయా
తుష్యతి భక్తారిధంజనో భగవాన్
భాష్యపదిష్ట మర్గం సంగృహ్య
కృతాపి భవతి రమ్యేయం
అప వనతరు కుసుమ పచిత్రై గ్రథితా
కుసుమ ప్రసూన మాలేవ

ఇట్లు సుబ్బాశాస్త్రులవారు గ్రంథరూపమున దమయశశ్చంద్రికల నల్గడల వెదజల్లి, తమ యాయుర్దినాల్లర యేటపరలోకప్రాప్తి గాంచి కైవల్యమునాడు దివినలంకరించిరి.

గ్రంథ విమర్శనము

దేవకీనందన తారావళి

కవి:—భాగవతుల సీతారామశర్మ [మెదకు]
ప్రకాశకులు:— స్నేహలతా కవితా సంఘము.
కొల్లాపుర సంస్థానము వెల ౧ అణా.

ఇది ౨౭ పద్యముల స్తోత్రములు. కృష్ణునిగురించినవి సీతారామశర్మగారు సుప్రసిద్ధులు. వీరిదివరలో కొండు రెం డు గ్రంథములనుగూడ ప్రకటించినారు ఈ పద్యములు ..శ్రీ జయంతి" లో స్నేహలతా సంఘమువారు ప్రకటించినారు. కవిత ని రుపమానది శైలి లలితము చదువుటకింపుగానుండును.

రామాయణ సంగ్రహము

కవి:— పత్తి విశ్వేశ్వరశాస్త్రిగారు, కొల్లాపురము.
ప్రకాశకులు:— స్నేహలతాకవితాసంఘము.
డెమ్మీ ౨౪ పుటలు ౨౫ వెల ౪ అణాలు.

బాలురకును విద్యార్థులకును అత్యంతోపయుక్తముగా నుండునట్లు సులభశైలితో వ్రాయబడినది. అంత పెద్దకథను సూక్ష్మముగా వ్రాయుటకష్టమే అయినను రామాయణము లోనిముఖ్యాంశమేమియు వదలక ౧౦౮ చరణములలో వ్రాసినవారుకి లను ౧౦౮ పద్యములు వ్రాసినవారికలను, తరకు మాదేనాటితులో చెప్పవచ్చునన్న వారునుకలరు. వాల్మీకివంటి వారు వేనవేలు శ్లోకములలో వ్రాసినారు, ..కంబరామాయ ణము" అరవములో గ్రంథబాహుళ్యమునకు సాటిలేనిదై యె పోయినది. రామాయణమును ఎన్నిమారులు వ్రాసినను లోప ములేదు, ఎన్నివిధముల కీర్తించినను చదివినను బాధలేదు కదా. ఒండు రెండుతప్పులు దొరలినవి. ౨౧ పద్యములో ..అలింపక" అని ప్రయోగాంతము గానున్నది అయినను నివి గణనీయములు కావు. ..ప్రమాదో ధీమతామపి" మొత్తము పై కవిత రసవంతము, ఆహ్లాదజనకమగుటలో సందియము లేదు

కన్యాశావిజయము

కవి:—పసుమర్తి కృష్ణమూర్తిగారు

ప్రకాశకులు —కృష్ణాపత్రిక సంపాదకులగు ముట్నూరి కృష్ణారావు గారు ఎస్. మద్రాసు. వెలతెలుపలేదు పుటలు ౬౦ గెటప్ కాగితము సుందరముగు అచ్చు. అచ్చుతప్పు లు లేనవచ్చును కవితలో మహితము తప్పులు లేనవచ్చును. కథ రమ్యముగానున్నది. సుప్రసిద్ధమగు కన్యాకాంబకథ పు రాణఫక్కీగా వ్రాయబడినది విసిగింపనివర్ణనలు నాటకపద్ధ తిగలవు, కవి అనవసరవర్ణనాక్రమణమునుండి మనల బ్రతికిం చినాడు అందందు మంచిసీతులు చెప్పినాడు మంచిసా మెతలుకింపినాడు కాని యొక్కచో గణముల ప్రతిబంధ కము చేకాబోలు ,తాబట్టిన ,నాల్గుకాళ్ల) కుందేటికి మూడే కాళ్ళు" అనుసామెతపమాట గా , నేబట్టిన గోడిఫ్రంజానకు మూడేకాళ్లు" అని వ్రాసినారు, దానికందుననే రెండైన మాడేయని యెట్టుకపపరచగలము? కవి శైలికి పద్యము నిద ర్శనము.

దమ్మిడి దమ్మిడికిని
బారపు సొరుపువోని యమ్మరో
సొమ్మును గడింపుచుండరా
బోవది యాటులనుంచి ధర్మక
ర్మమ్ముల జేయువేళ పణము
మాత్రము గొంకక భూరి నాణెముల్
జిమ్ముచు బోవుచుండు రివు
చేతుల వమ్ముక చెల్ల లోకముల్.

కవిత్వము భాషాశుద్ధిగలిగి సులభశైలితో సుందర వర్ణనలతో నలరారుచున్నది ఇది చారిత్రికమైనను గ్రంథాం తమందు పౌరాణికపద్ధతిపై కన్యకాంబమహిమలు చేర్చ నబడినవి. ఇది విశ్వాసము పైనను భక్తిపయినను ఆధారపడి నయుంశము.

జాబులు

నిజాంరాష్ట్రమునకు ప్రత్యేక నాటక కళాపరిషత్తు

నాటకకళ అపూర్వమైనది. మన నిజాంరాష్ట్రములో యీకళ చాలా వెనుకబడియున్నది. దక్షిణదేశము మైసూరు పూనా, ఉత్తర హిందూస్థానము మొదలగు భాగములలో యీకళ చాలా ప్రకాశించుచున్నది. ఉత్తర సర్కారువారు యీకళను పోషించుచున్నారు. నాటకకళా నైపుణ్యముతో ఉతమమైన నిజాంరాష్ట్రమునందే ప్రారంభింపబడినది. ప్రకృతము యీకళ పోషింపబడుటలేదు. మన నిజాం రాష్ట్రములో గాన కళా నైపుణ్యము గల నటనటీమణులున్నారు. వారెవరు? ఎక్కడనున్నారు అని విచారణగా తెలియుటలేదు. కళను ఆదర్శప్రాయులగు, నటులు నటీమణులు, ఈ వారలు ఆరాధకులు కొదవలేదు. ఇట్టివారు సర్వులు ఏకమై ఒక్క నాటకకళా పరిషత్తును స్థాపించుట సముచితము. నిజాంరాష్ట్రములో నివాసులగు ఆసక్తిగలవారు, నాటక సంస్థలయొక్క వివరములను గోలకొండపత్రిక ద్వారా యీ నెలలోపుగా తెలియజేయ ప్రార్థన. వివరము అందినవెనుక నియమిత స్థలములో కేంద్రము నేర్పరచి నిజాంరాష్ట్ర ప్రథమ నాటక కళాపరిషత్తు మహాసభను జరుప నిశ్చయింపవలెను. ఇందుకై సహాయము చేయవలసిన వారు ఇందుకు తోడ్పడవలెను.

ప్రపంచమందంతటను ప్రజ్వలితమగుచున్న నూతన భావము లనగా సాంఘిక జీవితమునకును, అనుగుణ్యముగా, నాటకరంగమును సంస్కరించి ప్రజాహృదయములను నవీనోత్తేజమును కల్పించుటకై నాటక ప్రదర్శనమే సరియైనది. ప్రకృత ఆధునిక పరిస్థితులకనుగుణముగా క్రొత్త నాటకములను పండితులు రచించుటకును, రచించిన వానిని ప్రయోగించుటకును కళాభిమానులు సంఘీభవించి కృషిచేయవలసియున్నది. మానవజీవితములోని నిత్యనైమిత్తిక విషయములను రసోచితముగా ప్రదర్శించి సాంఘికోద్ధారక మతవిషయములందు నూతన సంస్కారములను ప్రబోధించుటకు హృదయరంజకములగు కేవల కథాంశములను నాటకరూపమున ప్రదర్శింపవలసిన తరుణమిప్పుడాసన్నమైనది. అట్టి నాటకములను, తెల్గుననేకము వ్రాయుటకు ఉత్పత్తి చేయుటకు తోడ్పడవలసియున్నది. గోలకొండ కవుల సంచికయందుగల ౨౫౦ మంది కవులలో నాటకకర్తలు దానికి తోడ్పడుదురు గాక. ఇట్టి సత్సంకల్పములతో నాట్యకళాభివృద్ధిగల వారును, నిత్యకళాభిమానులును ఒక్కచోట సమావేశమై కళాభివృద్ధికర విషయములను గూర్చి చర్చించుటకును, ప్రజాభిప్రాయమును కేంద్రీకరించుటకును, అట్టి సభలు పూనుకొనుట అవసరము.

నాటక సంఘములకుగల కష్టనష్టములు విమర్శించుకొని కలయుసౌకర్యముల నేకీకరించుకొనగల్గుట కిట్టిసభ లెంతయో ప్రయోజనకారియగును.

మహోత్తరమైన యీ నాట్యకళ అనేక కళలయొక్క సమ్మేళనమై యున్నది. నాట్యకళను పోషించుటవలన అనేక కళల వృద్ధికి దెచ్చినవారగుదురు. చిత్రలేఖనము కవిత్వము, సంగీతము, నృత్యము అభినయము మొదలుగాగల పెక్కు యీ యిందిమిడియున్నవి. ఇట్టి నాటకకళాభివృద్ధికొరకు శ్రీ గోలకొండ పత్రికాధిపతులు శక్తి కిలోపము లేక సహాయము నొసగుదురని నమ్ముచున్నాను.

నాటక కళాభిమానులెల్లరు వివరములను విశదముగా తెలుప ప్రార్థన.

డిశంబరు ౧౯, ౨౦, ౨౧, తేదీలలో ఖమ్మముమెట్టునందు జరుగబోవు తృతీయాంధ్ర మహాసభయందు యీ విషయములు చర్చించుటకు అవకాశమీయగలందులకు, మహాసభాధ్యక్షులవారిని, ఆహ్వానసంఘాధ్యక్షులవారిని కోరుచున్నాను.

నాటక కళాభిమాని.

సంపూర్ణయాత్రా స్పెషల్ సమస్త పుణ్యస్థల తీర్థయాత్రలను చూచునిమిత్తమై స్పెషల్ రైలుబండి నేర్పరచిన ధర్మాత్ములకు నొకవిజ్ఞాపన

భావనామసంవత్సర కార్తీక బ౹౹ ౧౦ సరియగు ౧౯౩౪ సం౹౹ డిశంబరు ౧ తారీఖు శనివారము బయలుదేరనిన ఈ ప్రయాణికులకొరకై భోజనమును ఫలహారములు వగైరా, తగినట్లు బ్రాహ్మణులకు ... యుంచగలమనియు కరపత్రములు పంచియున్నారు చాలా సంతోషము గాని విట్టియాత్రలకు అస్పృశ్యులు గా నెంచబడు హరిజనులు రావచ్చునా లేదా? అధ్వాన చ్చినట్లయితే రైలులో స్థలము యివ్వగలరా! తీర్థయాత్రలో స్నానము దేవదర్శనము మొదలగునవి సర్వహిందువులతోపాటు వీరికని జరుగగలదా? లేక యేమైన నిబంధనలుగలవా! యిట్టి సంశయము తొలగగలందులకు పత్రికాద్వారా తెలుపగలరని ప్రార్థించుచున్నాను.

ఇట్లు హాకీం యం. సాయిరెడ్డి
గౌలిగూడ
(హైదరాబాద్)

చచ్చినవాండ్ల శ్రాద్ధము ధర్మవిరుద్ధము

పి. నరసింహ్మారావు బి. ఏ. ఎల్. ఎల్. బి.

మనుస్మృతిలో ప్రత్యగ్వహముగా అయిను మృత్యుకాల అలుగలవని చెప్పబడినది. అనగా అభోస్థలియందు (పొయ్యి) ... ప్రాణిహింస జరుగుట మున్నగు ... అవియేవి యనగా పొయ్యి, రాయి, రోకలి, చీపురుకట్ట మొదలగువాటిలో ప్రాణులు చచ్చిపోవుచుండుటగా మనుష్యులు రక్షించజాలరు. మరి పైవిషయములు లేకుండిన సంసారచక్రము నడువజాలదు. కాబట్టి యివిధిలేని జీవహత్యచేయబడు పాతక నివారణార్థమై మనువు పంచ మహాయజ్ఞము నేర్పాటుచేయ కల్పించినాడు. వీనిలో మొదటిది పితృయజ్ఞము. పితృయజ్ఞము రెండు విధములుగలవు. ప్రథమము శ్రాద్ధము ద్వితీయము తర్పణము. పితరులకు శ్రద్ధతో సేవచేయుట శ్రాద్ధము, మరియు సంతృప్తులను చేయుట తర్పణమనబడును. ఈ రెండు విషయములు గృహస్థునిత్య కర్మలలో జేరినవి. ఆర్యసమాజము వారు, పౌరాణికులకు యీ విషయములో భేదముగలదు. ఆర్యసమాజము వారు శ్రాద్ధము తర్పణము బ్రతికియుండినవారలకే చేయునుగా చనిపోయిన వారలకు కాదని పౌరాణికుల అభిప్రాయమేమనగా చనిపోయినవారలకే శ్రాద్ధ తర్పణములు చేయును వాటివలన వారలకు తృప్తి కలుగును.

ఆర్యసమాజము పౌరాణికులయొక్క సిద్ధాంతము యుక్తిప్రమాణములకు విరుద్ధముగా నున్నదని చెప్పుచున్నది. దీనికి మొదటి వాదము యేమనగా పితృశబ్దము బ్రతికియుండిన వారలకొరకె ఉపయోగింపబడినది. చనిపోయినవారల కొరకుగాదు. దీనికి ఉపమస్మృతియే దృష్టాంతములు ... ఏమనగా మనలో కొడుకు, తండ్రి అన్న, చెల్లెలు మొదలుగాగల సంబంధములు గలవు. అట్టి సంబంధములు జీవాత్మలకుగలవా! లేక శరీరములకా! అథవా జీవాత్మ శరీరముల సంయోగమునకు గలవా!

ఒకవేళ యీ సంబంధములు జీవాత్మలకు గలవని నమ్మినచో జీవాత్మలు అనాదియైయుండుటవలన మన నమ్మకము అబద్ధము. జీవులొకరికొకరు తండ్రికొడుకు అన్న చెల్లెలు కాజాలరు. ఒకవేళ శరీరములకు యీ సంబంధములు గలవని నమ్మినచో మనుష్యుడు చచ్చిపోయిన పిమ్మట మృతకశరీరము భస్మమైపోవుచున్నది ... మన నమ్మకము నిజము గాదు ... శరీరములకు సంబంధములేదని మరి జీవాత్మ శరీరముల సంయోగమునకు యీ సంబంధముగలదని తేలుచునున్నది! సంయోగమునకు ... సంబంధము గలదని నిమిత్తము ... ఈ సంబంధముండినంతవరకు బ్రతికియుండినవారల పితృలని అనవలెను ... తర్పణములు చేయవలెను.

రెండవవాదము యేమనగా కర్మలయొక్క ఫలము కర్తకులభించును మన శాస్త్రములలో, అకృతాభ్యాగమము, కృతహానియను దోషములు యెంచబడెను. దీని అభిప్రాయమేమనగా యే రాజ్యములో కర్త రహితునికి ఫలము లభించెనో అట్టి రాజ్యములో న్యాయముండదని ... శ్రాద్ధము సరియైనచో ఏ పరమాత్మ రాజ్యములో అన్యాయముండదో ... ఒక మనుష్యుడు పాపాత్ముడు, హింసకుడు, వ్యభిచారము చేసెను ఆ పాపము అతడే ... చనిపోయిన అతని కొడుకు విధముగ శ్రాద్ధము చేస్తాడు. పౌరాణికుల ప్రకారము వానికి ముక్తి గలదు శాస్త్ర ప్రకారము చూస్తే యిక్కడ అకృతాభ్యాగమదోషము కలదు. కారణమేమనగా అతని పాపము చేయుటేకాదు ఏ పుణ్యకర్మ చేయలేదు వానికి మోక్షము లభించినది. దీనికి ఉదాహరణముగా ఒకడు కేవలము బ్రహ్మచారిగానుండి వేదాభ్యాసము చేసెను వేదానుకూలముగా నడుచుకొనెను. ధర్మాత్ముడు. ఇటువంటివాడు చనిపోయెను. యెవ్వడు శ్రాద్ధము చేయడు పౌరాణికుల మతప్రకారము ఇట్టివానికి మోక్షము లభించగలదా, శాస్త్రరీత్యా కృతహానిదోషముగలదు. అనగా వాని జీవితములో మోక్షముకొరకు యత్నము చేసినాడు, అయినప్పటికిని వానికి మోక్షము దొరకదు. యేపరమాత్మ రాజ్యములో కష్టపడినవానికి మోక్షము దొరకక సజ్జనునికి మోక్షము దొరకదో అట్టి పరమాత్మను న్యాయకారియని యెవ్వరును ... ప్రకారము శ్రాద్ధము చేయుటవల్ల పరమాత్మ రాజ్యములో అన్యాయదోషము ప్రబలమవును. కనుక శ్రాద్ధము జీవించియుండిన వాండ్లకే చెల్లును.

పురాణములందు పితృలనేకులు ప్రత్యేకముగా అధికారముగలవారైయున్నారు ... ప్రత్యేకముగా ఉత్పత్తియైనవారని చెప్పబడినది. బ్రహ్మదేవునియొక్క కుమారులు అనబడు మునులు మరీచి ప్రభృతుల ... పితృనామముగలవని మనుస్మృతిలో చెప్పబడినది వారి వంశ పరంపరగా వచ్చినవాండ్లకే పితృనామమిదే ప్రకరము. దీనినిగురించి శివపురాణములో అద్భుతముగా చెప్పబడినది. యేమనగా బ్రహ్మదేవుడు తన కొడుకులు ప్రజాపతులను పుట్టించిన పిమ్మట ఒక సుందరమైన కన్యకను పుట్టించెను. ఆ కన్యకను చూసి బ్రహ్మదేవుడున్ను మరి వారి పుత్రులున్ను చలాయమానులైరి. మరి వారికి వీర్యము ప్రశమించెను. ఆ వీర్యము నుంచి పితృలు పుట్టిరి. పౌరాణికులు ఇటువంటి జన్మమునుగురించి ఆలోచించవలయును. ఇంతేకాక పురాణములలో శ్రాద్ధసమయమున లందుమాంసభక్షణము చెల్లునని చెప్పబడినది. పౌరాణికుల శ్రాద్ధ సమయములో సక్రమమైన మాంసము భక్షించడో అట్టివాడు ఇరువదియొక్క జన్మములవరకు పశువుయోనిలో జన్మమెత్తగలడని మనువు చెప్పియున్నాడు. విశ్వామిత్రుని కుమారుడు గార్గేయ ఋషి గోవును పితృలకొరకు చంపినాడని శివపురాణములో చెప్పబడినది. కాబట్టి చనిపోయిన వాండ్ల శ్రాద్ధము చేయుటలో అనేక దోషములుగలవు. కనుక ఆర్యులకు శ్రాద్ధము పరిశుద్ధమును యిది శాస్త్రాధారమునుబట్టి ... ప్రతిపాదించు ... అనగా రక్షించుట. ఆ రక్షణ బ్రతికియుండిన వారికే చేయవలెను చచ్చినవాండ్లకుగాదు ... బ్రతికియుండిన యెవ్వరు రక్షించి ... పితృలు. సాధువుల సజ్జనుల ... పితృలను పురోహితులు బ్రాహ్మణులు మొదలుగాగల వారిని పూజించవలెను. వీరే మన పితృలు ... వీరియొక్క సేవయే శ్రాద్ధము ... తర్పణము ... కాబట్టి పౌరాణికులు ... తమ కర్మకాండ విడచి ... శాస్త్రానుసారముగా ఆర్యసమాజ సిద్ధాంతములను గ్రహించవలయునని ... పౌరాణికులను కోరుచున్నాను.

ఈ వ్యాసము ... రచింపబడి ... అనగా ... యితరులు దీనినిగూర్చి ఆలోచించి తమతమ అభిప్రాయములను వెల్లడించగలరని తలచుచున్నాను.

గోలకొండ కవులసంచిక

—(౫)—

క్రొత్తగా కవితలంపిన కవుల పేర్లు

౩౧౩ మద్రాల కృష్ణమాచార్యులు
౩౧౪ నరసింహాచార్యులు
౩౧౫ చెన్నమరాజు వెంకటేశ్వరరావు
౩౧౬ వనమూరు వెంకట్యశాస్త్రులు
౩౧౭ గవ్వా అమృతరెడ్డి
౩౧౮ పల్లా రామచంద్రశర్మ

భారతదేశమధ్యమున
 బ్రాసిలు గోల్గిరి రాజ్యమందు శ్రీ
భారత సంస్కృతాంధ్ర ...
 భాగవతా ద్యఖిలప్రబంధములే
ధీరత వ్రాయగల్గినను
 ధీమహులెందరో లేరటన్న కం
ఠీరవరంజె విజ్ఞాలు
 భీషణదంబుల సందు గాకిలక్
మ. కవిరంగస్థలమైన రాష్ట్రమున లో
 కంబెల్ల బోటించగా
భువిసంపూర్ణ మనీషసంపదల స
 మ్యక్దృక్ విచారించకన్
కవిసింహంబుల గానవచ్చు కవి వా
 కంబన్న నేమాయె మ
ర్కట విసింహంబులు లేక పోతులుదుపక్
 కావ్య ప్రబంధావళిన్.

సం గద్వాల } ఇట్లు
౧౩-౧౧-౧౯౩౪ } గొబ్బూరు సంజన్న

శా. ధీరంపోతనవారి మిన్న ...
 సాధింపంగ నావించి యీ
వ్యారోగ్యాన్ని వ్రాసినవాడు లింగోని కలా!
 పంపంపగా, నట్టి వి
ద్యారణ్యుల్ నిజమార్గ దింపగలవి యా
 రచ్చోటయు నున్నవా
ర్వారంపట్టించగా ...
 దస్పుంపు ధాన్యంబిక.

చ. పటుతరమౌ నిజాము కవుల
 వర్ణనమంత బ్రకటింపజూనియో
నటవిట గాయకాకులనో
 నడుచిలు జగ ...
ప్పటికిని ...
 బట్టువెయొక్క ...
కృ టియగు ...
 గాన మెలకువ ...

మిర్యాల నరసింహాచార్యులు
రాచనగరము

జిల్లాల వార్తలు

౧౧ యేండ్ల బాలుని పులివేట

శ్రీశ్రీ జటప్రోలుసంస్థాన మహారాణీ వేంకటరత్నమాంబమ్మయ్యగారి పౌత్రులును తమపద్మారు ఇనాందారులగు శ్రీరాజాశానుగంటి వేంకటకృష్ణారావు బహద్దర్ వారి జ్యేష్ఠపుత్రులు నగు శ్రీరాజా మురళీకృష్ణారావుగారు విష్ణుటిలోనున్న ఒక చిఱుతపులిని సంహరించిరి. వీరివయస్సు ౧౧ యేండ్లు ఇది ప్రథమముగానైనను ఒకేదెబ్బకు మడియునట్లు గురిపట్టుట యానందమునుబట్టి ప్రశంసనీయము

కొల్లాపురం } రామసుబ్బారాయుడు బి. ఏ.
౧౫-౧౦-౩౮ } స్త్రీబాలతా కవితా సంఘాధ్యక్షుడు

పైర్లు నాశము

[ఒక విలేఖరి]

మాదేపల్లి, 3 అజూరు ౧౩౪౮:—

పైరులు కాలము

మాయీ మాదేపల్లిగ్రామము సిరిసిల్ల తాలూకాలో చేరినది.

ప్రవాసపైరులు పూర్తిగా నష్టమయినవి. సుమారు నెలపదిహేను రోజులనుండి వర్షములేక అపరిమితమైన యెండలవలన పరిపైరులు రాగిలోఎండిపోయి సంపరోగముల పాలయినవి ఆదేమి దురదృష్టమోకాని, కొన్నికోట్ల అపరిమితమైన వర్షములుకురియుచుండ ఈ ప్రాంతమునందు చినుకైనపడి యుండగనే కుంటలలోనున్న రాగోజాలకరవు పోయినది. తరువాత ఈశ్వరుని కృపవలన వర్షించినచేరువ్వు ఆవిమాపై యెండిపోగలవు ఈసంవత్సరము ప్రవాస, మరియు పడావున్న భూములకు ఎంతపన్ను మాఫయిచ్చినను రైతులు శక్తిహీనులగుటచే పన్ను ఏవిధముగ చెల్లింతుమోయని తెలియదు. ప్రస్తుతము మొక్కలు మొదలగు పైర్ల కోతల సమయమునందే తిండికిలేక కులవుల మాడుచున్నారు. గతసంవత్సరము పంటలు కొంతపండి ధరలు పడిపోయినవి ఈసంవత్సరము అసలు ఫలితమేలేదు ధరలులేవు.

జ్వరములు

చాలమంది జ్వరములవలన పడకతేలి కొంతమంది మృత్యువుపాలగుచున్నారు

పశువ్యాధి

ఇదివరకే దీనికిందిపల్లెయగు నర్సింగాపురములో పెద్దరోగమువలన అనేకపశువులు నష్టమైనసంగతి అందరికి విదితమే మళ్లీ 3—౪ రోజులనుండి గుండెదాపు రోగములవలన నష్టమగుచున్నవి. ఈశ్వరుడు మమ్ముల ఈఆపత్తునుండి ఎట్లు కడతేర్చునో తెలియదు

శ్రీరామదుర్గాథియేట్రికల్ కంపెని.

చిన్నూరు ౧౬-౧౦-౩౮:—

ఈసభవారు ౧౬-౧౦-౩౮ తేది మంగళవారము రాత్రి సావిత్రినాటకమును ఇచ్చటప్రదర్శించిరి. ఈనాటకసమాజాధిపతులు శ్రీవెంకోబారావుగారు నాటకకళాభ్యుదయమునకుజేయుచున్న ప్రయత్నములు ప్రశంసనీయములు. ప్రాచీనకవుల నాటకసమాజములు కొన్నికొన్ని చేర్పడినవి అప్పటికిని ఇప్పటికిని నాటకరంగమునందు విశేషమైన మార్పులుకలిగినవి సామాన్యముగా నాటకసమాజములు విలాసకసమాజములుగనున్నవి కాని అన్నికళలవలెనే నాటకకళయును చిరకాలాభ్యాసమువలననే అభివృద్ధిపొందగలదు అభ్యాసములేకను కేవలవినోదముగను అప్పుడప్పుడు వేసెడి నాటకములు అనేకములగుచుండి యున్నను బలసంపదలు కలిగి వికసింపజాలవు నాటకములు వృత్తిగా నవలంభించిన శ్రీరామదుర్గాథియేటర్‌కంపెని క్రమవికాసమును బొందుచున్నవిధమును నేటిసావిత్రి ప్రదర్శనము విశదముచేసెను. సావిత్రి పాత్రనుధరించినయువతి సావిత్రమునకు తగినట్లు పాత్రపోషణముచేసినది నాటకప్రదర్శన సులభమైనవిషయము కాదు ప్రతిభావంతులు నటులుకూడ కలుగజేయుటకష్టము, చిరకాలాభ్యాసములేక నాటకప్రదర్శనమునందు నైపుణ్యముకలుగజాలదు నాటకకళయందుకొంతయభిరుచిగలను ఆంధ్రనాటకములయందు నాకుయిటువలెండ్లు యనుభవముగలదు. ఆనుభవముతో నాటకకళ మనదేశమునందు విశేషముగ నభివృద్ధి బొందవలసియున్నదనితోచుచున్నది. నాటకములందు పురుషులు స్త్రీలపాత్రలనుధరించుటయాచారముగనున్నది. పురుషులెంతప్రయత్నించినను స్త్రీలవలెనుశృంగారకరుణారసములను విలాసముగనుప్రదర్శింపజాలరు ఆడవేషములు ఆడవారేధరించుట నాటకకళాభ్యుదయమునకు సాధనముగనున్నది పాశ్చాత్యదేశములందు స్త్రీలునాటకములందువేషములను వేయుచు గౌరవింపబడుచున్నారు. మనదేశమునందు నాటకకళకు గౌరవములేకపోవుటవలననే మంచివారు నాటకమునందు ప్రవేశించుటకుజంకుచున్నారు సంసారప్రవృత్తియందు దుఃఖోపశమనమునుకలుగజేసి యానందమును కలుగజేయుటకు నాటకములు మంచిసాధనములు గానున్నవి నాటకవృత్తి నవలంభించి మనకానందమునుకలుగజేయుగల నాటకసమాజములను నటులను గౌరవించుటయు వారిని ప్రోత్సహించుటయును మనధర్మమై యున్నది.

శ్రీరామదుర్గాథియేట్రికల్ కంపెని మేనేజరు వెంకోబరావుగారు నాటకప్రదర్శనమును వృత్తిగజేసుకొని నాటకకళాభివృద్ధికి జేయుచున్నప్రయత్నము ప్రశంసనీయములు. వీరికుటుంబమంతయునాటకవృత్తినవలంబించుచున్నది. వీరి తమ్ములు కుమారులు, కుమార్తెలు అల్లుండ్లు బంధువులును నాటకవృత్తి నవలంభించుచు నాటకకళాభ్యుదయమునకుమార్గదర్శకులగుచున్నారు ఈనాటకసమాజమునందు స్త్రీలు స్త్రీవేషములనే గాక, పురుషవేషములనుగూడా వేయుచు సమర్థముగా పాత్రపోషణముచేయుచున్నారు. లోహితాస్యుడు సావిత్రి సత్యవంతులపాత్రలనుధరించి మనోహరముగ ప్రదర్శించిరి.

నాటకములలోపడియుండి కొంతసొమ్మును శ్రీవెంకోబరావుగారు ధర్మకార్యములకువినియోగించుట మిక్కిలి ప్రశంసనీయముగనున్నది ఆంధ్రనాటకకళాపరిషత్తువరుసగా నాటకములకు వచ్చుఆదాయమునువినియోగముగా సంఘటకు స్థానమిచ్చిరి శ్రీరామదుర్గాథియేట్రికల్ కంపెని చిరకాలముపర్ధిల్లినాటకకళాభ్యుదయమునకు తోడ్పడుటకుభగవంతుడనుగ్రహించుగాక

నాటక కళాభిమాని

కరీంనగరము జిల్లా రైతుల దౌర్భాగ్యము

[స్వకీయవిలేఖరి]

గాలిపల్లి ౯-౧-౪౮

కాలమానము.

ఆదేమి రైతులదురదృష్టమోకాని యీ నాలుగుసంవత్సరములనుండియు నేటికాలము పైరులకనుకూలమగుచున్నది. క్రిందటిమూడుసంవత్సరములకంటెను యీ సంవత్సరము మరింతదుర్భరముగానున్నది. ఈసంవత్సరమాచూడగాచూడగా తొలకరివానలుగురిసినవి. ప్రప్రథమము కొంచెముఎడమెగా వర్షములుగురిసినను వరాకాలమారంభమైనరెండువారముల తర్వాత ఎడతెగనిముసురు ప్రారంభమైనది దీనివలన రైతులకు సాగుచేసివిత్తనములువేయుటకవకాశము లభించినది దీనితోకాలము అనుకూలముగానుండి పైరులుదక్కగా పెరిగి పంటలుబాగుగాపండునని రైతులాశపడిరి. కానివీరియాశ ఎనుగంటినది అనంతరతలయెత్తి విచారపడినపైనది ముసుర్లుమొదలై యెడతెరపిలేకుండ యుండేసరిగా గుబులుపాగినవి. ఇట్లు దినములు వారములకొలది ముసుర్లుపడినవి మాకరీంనగరంజిల్లాలోని కొన్ని భాగములలో నప్పుడెప్పుడు రెండవవారములుఆపరియుంటేముక సూర్యదర్శనమాగమేలేదు. ఎనప్పుడైననుఎట్లుండునో నిర్ణయించుటకంటె యూహించుటమేలు, కాబట్టి ప్రవాసపైరులుకుళ్లిపోయినవి మిగిలినవి నేలమరగము లెవను పెరుగనీకపోవుటచే సకాలమునకుతలాకియులోనికి చాలినంతసాగుకాక మాగాణి (తరి) సాగుబడి తగునంతయమునగాక మాలన్యముగానైనది ఆరుతడిపంటలైనను రోగములుదగిలి మొక్కజొన్నలు గాలి ఇట్లు ముసురుపడి పడి యూగిన, పత్తి మొదలగువరకట్టే వరకు నిలిచిపోయినవి సజ్జకొర్రలో బొబ్బరి కాకరకాయలు ఆరుదలవలన నష్టమునగడుచుకొనుటకు మిగిలి అంతరాయములదాటివచ్చిన వానిలో మిగిలియున్న యూకోలది మొక్కజొన్నపైన లెండిపోయినవి. ఆది పేనులవెన్నుకాలము గాన తీవ్రమైనమార్గశీర్షములగమాడిపోగా మిగిలిన మొక్కజొన్నచేలుకు తీరనినష్టముకలిగినది మఖకార్తె యనంతరముతమవర్షములేక ఎండలు మిక్కుటముగా గాయుచున్నవి. పోగామిగిలిన పైరులన్నియు యెండిపోయినవి వృత్తిచేలు మొదటమొదటెగనివానలవలన తెగులు తీవ్రమైనయెండలకుకాగి ఆకులేకుండపోయినవి పోగామిగిలినచేలలో చెట్టుకొక్కొంటికిరెండుమూడు కాయలు కాసినవి. ఇంతేగాక యెండిపోయి విత్తనములమాత్రమైన పండునులేవిపోనున్నవి. ఇక జొన్నచేలసంగతి చెప్పేదేమి ఆవి మోకాలపొడుగు పెరిగినప్పుడే కంకివెట్టినవి. కొందరు చేలలో పశువులతోలి మేపుచున్నారు. మరికొందరు పంటకోసుకొనగా కొంత వచ్చునో ఎంతవచ్చునో పశువులకు మేతకు కష్టమగునని యోచించుచున్నారు. ఇప్పుడు రైతులు ముందుసంవత్సరమునకు విత్తనము లెట్లు ఆయని చింతిలుచున్నారు.

రబ్బీకొరకు నేలలను దున్ని సిద్ధముచేసియుంచినారు. వర్షము కురియునా? విత్తనము లెప్పుడు జల్లుదుమా? యని రైతులు నోరు తెరచుకొని వర్షముకొరకు చూచుచున్నారు. రబ్బీవిత్తనమైనను సకాలమునకు విత్తబడదేమోయని భయపడుచున్నారు ఎట్లగునో తెలియదు.

రైతులకెన్ని యవస్థలు?

ఇప్పుడు ప్రపంచమంతయు బాధించుచున్న యార్థిక దుస్థితి మన రైతాంగమును కుట్టడించక విడువలేదు. దానికితోడు యీపంటల దుస్థితి పోను యింతటితో పూరకుండకనే మా యనుకుంటే ఆదియులేదు రైతులపశువులకు చిత్రవిచిత్రములైన యంటువ్యాధులు దగిలి కబళించి వేయుచున్నవి. ప్రపంచములోని యితరవృత్తులవారు ఒక్కొ ఆర్థికదుస్థితిని దాటుటకు భగీరథప్రయత్నములు చేసియు సాధ్యముగాక తల్లడిలుచుండ రైతు యిన్నివిపదాంబుధులనుండి దరికేర గలుగునెట్లు!

రైతులభీతి

ఇప్పటికి ప్రవాస (ఖరీఫు) పంటలయాశ పోయినది. ముందుముందు రబ్బీపంటలెట్లుండునో యెవరు చెప్పగలరు? వీరిపైరులను వ్యాధులు బాధించుచున్నను సగముపంటయైన పండునను నాశగలదు, ఇదొక్కయాశదప్ప వేరేయాశలేని యులేత్త ఈయొక్కపంటలో రైతు తానేమి తినవలయును? ఇతరావసరము లెట్లు దీర్చుకొనవలయును? భూమిశిస్తు నేరీతి చెల్లించవలయును? చివరరెండుమూడవసరములట్లుండగా మొదటియవసరమగు భుక్తికైనను రెండుమూడు మాసములకైన పంట సరిపోదు. ఇక, సకాలమెట్లు గడుపుదుమాయని భీతిలుచున్నారు. యిప్పటికే యుపవాసములచే ప్రాణలు గడుపుచున్నారు.

రైతులచింత

ఈకాలుగుసంవత్సరములనుండియు ఒకసంవత్సరము కరాసులనమ్మియు తాకట్టుపెట్టియు భూమిశిస్తు చెల్లించిరి. ఈసంవత్సరమెట్లో ఉన్నదమ్మిడీ ఖర్చుచేతబట్టకలవో వచ్చునో యేమో. ఇది కరీంనగరముజిల్లా స్థితిగతులేయైనను తెలంగాణాయందంతటను పరిస్థితు లిట్లేయున్నవని తెలియుచున్నది

శ్రీ డింగరి తిరుమలాచార్యులగారి నిర్యాణము

తిరుమలాచార్యులుగారు యువకులు తన యిరువదిదవయేండ్ల ప్రాయమువరకే తెలుగులో తగినపాండిత్యమును సంపాదించి కొంతవరకు ఆంగ్లేయవిద్యనుగూడ నభ్యసించి. యనంతరము శ్రీ ఈ వే. కందాడైశరథాచార్యులు విద్యాలంకారవద్ద సంస్కృతవిద్యాభ్యాసము నారంభించి మూడుసంవత్సరములలోపలనే సంస్కృతవ్యాకరణము భాష్యాంతము న్యాయశాస్త్రమునందు కొన్నిగ్రంథములు చదివి రామానుజభాష్యము నారంభించుటకు బూనుకొనియుండిరి. వీరు సహాధ్యాయుల నందరికంటె మిగుల చతురతగలవారై చిన్నచిన్న వాదములయందుగూడ గెలుపొందుచుండువారు ఇట్టివారు మిగుల చిన్నవయస్సులోనే దివంగతులగుటచే నిజాంరాష్ట్రాంధ్రదేశ శ్రీవైష్ణవమండలి కొక్కలోపము గల్గినదని చెప్పవలెను. ఇట్టివారి పవిత్రాత్మకు పరమేశ్వరుడు తనస్థానమున సుఖస్థానము నొసంగుగాక.

ఎకరాడికి పోయినను రైతుల మొఱలే

టాస్కరుగారి ఉపశాంతి వచనములు

తాలూక్దారి ప్రతికూల వచనములు

— ౧౦౦ —

(స్వకీయ విలేఖరి)

కరీంనగరము కరీంనగరమండల రాజధాని ఇచటకి నిన్న ౧౫-౧-౧౯౪౮ ఫ. తేదిన ఉదయము టి. జె టాస్కరు భూమ్యాదాయశాఖా కార్యదర్శిగారు విచ్చేసిరి. వీరువచ్చెదరను సంగతి తెలిసి గ్రామములనుండి కృషీవలులే తెంచి తమ కష్ట నిష్ఠురములనుగూర్చి విజ్ఞప్తుల బెట్టుకొనిరి. నిన్నటిదినము ఉదయము మొదలు సాయంత్రంవరకు కరీంనగరము గ్రామజనులచే నిండిపోయినది ఎటుజూచినను ఏబజారులో జూచినను పల్లెటూరి కృషీవలులే కనబడుచుండిరి రాజాయలలో వారు క్రిక్కిరిసి యుండిరి రైతులు వేర్వేరు గ్రామములకు వేర్వేరు దరఖాస్తులనిచ్చిరి టాస, రుగారితో వరంగల్లు సూబేదారు గారుగూడ నుండిరి

ఈసంవత్సరము కాలము సరిగాలేక పంటలు పాడైనవనియు, వర్షాకాలము ఆలస్యముగా నారంభమయినదనియు, ఆరంభమైనది మొదలు కొంతకాలము వర్షములెక్కువగా గురియుటచే పైరులు భూమిలోఅంటుకొనిపోయి పెరుగ లేదనియు తర్వాత వర్షములుపొత్తిగా లేకపోవుటచే ఉన్న పైరు లైనను పొత్తిగా యెండిపోయినవనియు మొదలే అర్థకష్టముచే బాధపడుచున్నామనియు ఇప్పుడు అనుటకుమానుము, మాపశువులకును ఆహారమే లేకుండ నున్నదనియు కావున మాల్గుజారిరకమును చెల్లించెస్థితిలో లేమనియు వారు దరఖాస్తుల బెట్టుకొనిరి.

ఉదయము దరఖాస్తులనిచ్చిన వారిని కొందరిని తాలూక్దారుగారును, సూబేదారుగారును పిలిచి యిట్లుపలికని తెలియుచున్నది: „పంటలు పండలేదని యిప్పుడుమీరు మొత్తుకొనుచున్నారు. మీకుపంటలు బాగుగా పండినప్పుడెవరితో జెప్పినారు? అప్పుడేమైన మీరు మాల్గుజారీరకమును యెక్కువ చెల్లించినారా?

వీరి సమాధానమువలన తృప్తి జెందక సుమారు రెండువేలమందికృషీవలులు టాస్కరుగారి దర్శనమునకై సాయంకాలము కొన్నిస్తుల చర్చివద్ద కేగిరి. (అప్పుడు టాస్కరుగారు మిషన్ చర్చిలోనుండిరి) టాస్కరుగారి దర్శనముగాలేరి. వారు వెంటనే బయటికివచ్చి దర్శనమిచ్చి యీక్రిందివిధమున సెలవిచ్చిరి. „దీనిగూర్చి కమిటీయొకటుమన్నది. మీరిచ్చిన దరఖాస్తులను కమిటీయందు పెట్టగలను. మీరు తొందరపడవలదు.” వీరి మాటలవలన రైతులమనములు కొంచెము శాంతించినవి.

ఉదయము మొదలు సాయంత్రమువరకును రైతులు దరఖాస్తులనిచ్చుచుండిరి. నేడు టాస్కరుగారు ఉదయము ఎనిమిదిగంటలప్పుడు సుల్తానాబాదు వెళ్లి మరలమధ్యాహ్నము ౧ గంటకువచ్చెనిరి. నెడుగూడు గ్రామమునుండి రాత్రి గా వచ్చిన రైతులు ఉదయము సుల్తానాబాదుకు వెళ్లునప్పుడుమధ్యాహ్నము వచ్చినతర్వాతను దరఖాస్తులబెట్టుకొనిరి.

దరఖాస్తులనిచ్చినవారు చాలవరకు కరీంనగరమునకు సమీపగ్రామములవారే. ఇంకను దూరగ్రామములవారు రాలేదు. టాస్కరుగారి యాగమనము అన్నిగ్రామములకు ముందుగా తెలిసియున్నచో నింకెంతమందికృషీవలులువచ్చెడివారో? వీరికెంతకష్టముండబట్టి యిట్లు తండోపతండములుగావచ్చి దరఖాస్తుల నిచ్చుచున్నారో? వీరికి తాలూక్దారు సూబేదారుగారలు ఇచ్చిన సమాధానమును బట్టి జూచినచో రైతుల కష్టములువారికి యెంతవరకు బోధపడినవో తెలియగలదు.

దరఖాస్తుల నిచ్చినవారిలో కరీంనగరం తాలూకావారు యెక్కువగానున్నారు. ఇతరతాలూకా గ్రామములు ఇచటికి దూరముగానుండుటచే చాలతక్కువగా వచ్చిరి.

—

జాగీరులలో మాల్గుజారి మాఫి

—

సయ్యదలీఖాన్ జాగీర్దారుగారు తనజాగీరులో రూపాయికి రెండణాలచొప్పున మాల్గుజారిమాఫీ యిచ్చినారు.

గాలిపల్లి ౧౫-౧-౪౮ —

వైశ్యబ్రాహ్మణులు బ్రాహ్మణుల దూషించుట

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, ౧౫-౧౦-౧౯౩౮.—

౨౦-౯-౧౯౩౮ తేదిన వరంగల్ ఆర్యసమాజమువారి బెజవాడ కొత్తపేటలోవున్న విజయవాడ వైశ్యమహాసభ కార్యకర్తగారి (అన్నవరపు సుబ్బారావుగుప్త) ప్రోత్సాహముచే శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవళమునందు సాయంత్రము ౬-౪ గంటల సమయమున సభ జరుపబడెను. వరంగల్ పట్టణ ప్రముఖులైన మ. రా. రామశాస్త్రులు, చేరెడ్ల శివాజి, కొండూరు రామలింగం. మొదలగు సుమారు ౨౦౦ మహాజనులచే సభ అలంకరింపబడెను. ఆమహాసభలో బ్రాహ్మణులునుమారు అయిదారుగురు మాత్రమే యుండిరి.

౧. మ. రా. ఆకారపు చెన్నయ్యగారు అధ్యక్షపదవి నలంకరించిరి.

౨. మ. రా ఆకారపు నర్సింగంగారు. ఉపాధ్యక్ష పదవినలంకరించిరి.

౩ మ. రా కామరపల్లి కోటయ్యగారు. ఉపాధ్యక్ష పదవినలంకరించిరి,

ప్రారంభమందు అన్నవరపు సుబ్బారావుగుప్త గారు తమవద్దనున్న కొందరు వైశ్యబాలుర చే గణపతిపూజ, మంత్రపుష్పము వరంగల్ వైశ్యసంఘమువారికి తెలియగలందులకు వర్ణింప జేసిరి తరువాత గుప్తగారు లేచినిలువబడి ఇట్లనిఉపన్యసించిరి. „మన వైశ్య సోదరులకు పూర్వమునుండి వేదోక్తాధికారములున్నట్లు గ్రంథములు దెల్పుచున్నవి కొన్ని బ్రాహ్మణులు మనలను మోసగించి మనకున్న గౌరవమును (అనగా వేదోక్తాధికారములు) తామపహరించినవిలను పరముగా మాయుచున్నారు కావున కట్టిపెట్టి ఇక బ్రాహ్మణులకు దానధర్మములు చేయక మనలోమనమే శిష్యాచార్యుల నభ్యసించి వేదోక్త కర్మల యాజీకము మనమే ఆచరింపవలయును. బ్రాహ్మణులు మనలనుంచి డబ్బులుచేసుకొని మనలనే హేళనము చేయుచున్నారు.

ఈ లాటి కర్ణకఠోర ఉపన్యాసము సుమారు రెండు గంటలకాలము సభలో ఎత్తిపొడుపు కొనసాగించిరి ప్రస్తుతము తమపాక్షికలిలో యావన్మంది బ్రాహ్మణులే యుగుచున్నారు అట్టివారిగా విశ్వబ్రాహ్మణులు, కమ్మబ్రాహ్మణులు, భోగబ్రాహ్మణులు, నాయుబ్రాహ్మణులు, విద్యాబ్రాహ్మణులు సాతెబ్రాహ్మణులు. ఇలాబ్రహ్మండమంతా బ్రాహ్మమయమైనది. ఇప్పుడు వైశ్యబ్రాహ్మణ అనుపించిరి.

—

షాదునగరములో ఆరోగ్యాశ్రమము

—

షాదునగరమునందొకగొప్ప ఆరోగ్యాశ్రమమును ప్రభుత్వమువారు కట్టబోవుచున్నారు. దీనికొరకు పదిలక్షల రూపాయలు మహారాజాబహదరు ప్రధానమంత్రిగారు యిచ్చిరట!

—

తహసీల్దారుకు తాలుకుదారుగారి హుకుం

—

షాహాబాదు చాకలివాండ్ర మొఱల విచారణ ఏర్పాటు

—

(విలేఖరి)

షాహాబాదు చాకలివాండ్లు సర్కారి ఉద్యోగస్థులు అనగా తహస్సీలుదారు, పేష్కారు, మునీలు, చప్రాసీలు, ఖజానా ఆరబులు. మొదలగువారు తీసుకొనుచున్న వెట్టిఖాకీరి విషయములో రాజాబహద్దరు వెంకటరామారెడ్డి గారి ఆఫీసు సర్ఫఖాసువద్ద దరఖాస్తు యిచ్చుకొనగా వారు అవ్వలు తాలుకుదారుసాహెబ్ గారి వెంటనే విచారణచేయుటకు నొక హుకుమయిచ్చియుండిరి కాని దానిపైన తాలుకుదారుగారు తహస్సీలుదారు షాహాబాద గారికి ఉపిసిద్ధముగ వ్రాసిరట! వ్రాసి ఏమిఫలము? అసలు తప్పు చేసే తహస్సీలుదారు గారివిచారణ అయినప్పుడు తప్పికొనుటకు వారికేమంటుందని లాభమేమి? ఈ పరిణామము లేదు గా చాకలివాండ్లు అనుకొనిరి' చివరకు ఆమొజరిగినది' తహస్సీలుదారుగారు నారికిరింది అధికారులు „ఏమిరా కోటా, అంతేం ఎప్పటి దేఅట” యిన్నట్లు ఏమాత్రలు కలిగింటక పోయిరి అందుచుముక చాకలివాండ్లు మళ్లీవచ్చి అవ్వలు తాలుకుదారు గారివద్ద మొఱపెట్టుకొనగా వారు క్రిందివిధముగా తహస్సీలుదారు గారిపేర హుకుమువ్రాసి చాకలివాండ్లకే యిచ్చినారు. హుకుముతర్జుమా యీక్రిందనున్నది:—

ముకాతిలా మహాకమే అవ్వలు తాలుకుదారి జిలే ఆత్రాఫుబల్దా, సర్ఫఖాసు ముబారక; నంబర్ ౨౫౫ తా॥ రాజాబు ౧౩౪౮ ఫ

మొహారు

మింజానిబు గులాందస్తగీరు అవ్వలుతాలుక్దారు ఖిద్మతు తహస్సీలుదారుసాహెబ్ షాహాబాదు

మొకద్దమా

వెట్టి మాన్పించవలసినదని

చాకలివాండ్ల మొఱ

ఈ దరఖాస్తు మొకద్దమాలో వ్రాయుట ఏమనగా, సాయిబాబు బాలిగారు మొదలైన చాకలివాండ్లు దరఖాస్తుయిచ్చినారు. ఏమనగా తహస్సీలు వారందరు వారితో వెట్టిపని చేయించుకొనుచున్నారట ఈ మహకమానుంచి జారీఅయిన మురాశలా ప్రకారము అమలు జరుపుట లేదట, కనుకఇప్పుడు దరఖాస్తు పేషుఅయినందున, ఆకస్మికముగా విచారించుటకు నిగాను మదద్గారమాల్గుజారి హుకుము యివ్వనైనది. వారు ఏ తారీఖున ఆక్కడికివచ్చెదరో మీరు తెలుపగలరు. కనుక మీరు ప్రత్యేకముగా వ్రాయుట ఏమనగా, వారు విచారణ చేసేఅంతవరకు మీరు చాకలివాండ్లతో యేవిధమైన వెట్టిపని తీసికొనగూడదు అవిషయములో మంచి బందోబస్తు చేయవలసినది. బేగారులు వగైరాలవిషయములో జారీఅయిన హుకుముల తామీలు సరిగాచేయవలసినది.

తాలుకుదారు దస్తఖతు.

—

—

బేహాలార ఎన్నికల ఏర్పాట్లలో పక్షపాతము

క్రొత్త ఎన్నికలకై వోటర్ల దరఖాస్తు

నగరము లోని (బే) వార్డు వోటరులు ౧౯౪౨ అక్టోబరు నాడు పురపాలక సంఘపు వాజము(?) క్రిందివిధమున్న విజ్ఞప్తిని ఉద్యోగులలో పంపుకొనిరి. ఇదివరకు పంపుకొన్న దరఖాస్తు అయిన సుమారు ౪౫౦ దస్కతులు వోటరులవి కలవు.

హైదరాబాదు నగరపు బల్దియా వాజము (పురపాలక సంఘాధ్యక్షుల) సన్నిధికి —

హాల్కా (బే) వోటరులమగు మేము మనవిచేయున దేమనగా, ౧౬ అక్టోబరు నాడు నిజాము కాలేజిలో ఎన్నికల కొరకు చేయబడిన ఏర్పాటులు అనేక కారణములవలన అసంతృప్తికరములుగను, కష్టము కలిగించునవిగను, పక్షపాతపద్ధతితో కూడినవిగను కనుపడినవి. వానిలోని కొన్నిలోపములు ఈ క్రింద వివరింపబడినవి. పై కారణములవలన మేము మా వోటును వ్రాయించుటకు వీలుకలుగనందున వోటియ్యకయే తిరిగిరావలసినవారమైతిమి.

౧. మా అభ్యర్థియైన రామచంద్ర నాయకు గారి కొరకు మా వద్ద కనుపడినచో మా పట్టికలు ఇయ్యకుండిరి.

౨. మాకు నిలుచుండుటకు చాల ఇరుకైన గదిలో అంతమంది నిలబెట్టుచూ, ఓటు ఇవ్వకుండ చేయబడినది.

౩. ఏగదులలో అభ్యర్థులు ఉన్నను క్యాన్వాసింగుచేయుటకు వీలులేదో, అట్టిచోట్ల అన్యగుల పక్షమువారే కాక అధికారులవలన కూడ ప్రత్యేక అభ్యర్థి కొరకు క్యాన్వాసింగుచేయుచు, ఫలానివారికే ఓటు చేయవలెనని ప్రచారము చేయుచుండిరి.

౪. ఏ అభ్యర్థికి వోటిచ్చుట మీకు ఇష్టము లేదో అట్టి అభ్యర్థి యొక్క గురుతుకు ప్రక్కన చలీవా పెట్టవలసినదని వోటరుకు పొరపాటు కలిగించుచుండిరి.

౫. వోటర్లలో పలికిపోవుటలో నాకికి అపరిమితమైన కాలయాపన, గుంజాటలు, క్రమముగ జరుగుచుండెను. అక్కడ నిలబడుట ప్రాణాపాయముగా దోచుచుండినది.

బల్దియా ఖానూను యొక్క ౨౪ దఫాలోని కొత్తపుట(?) ప్రకారము ఎన్నిక అందుజరిగిన అక్రమములను మీకు తెలుపుటకు మాకు హక్కు కలదు. కనుక ఆ ఖానూను ప్రకారము వోటరులగు మేము తమకు మా విన్నపములనుగూర్చి తెలుపుకొనుచున్నాము. పై కారణములవలన వోటరులకు స్వతంత్రముగా వోటిచ్చుటకు అవకాశము లభించనందున వేలకొలది తిరిగిపోవలసివచ్చినందున ౧౬ అక్టోబరు నాటి ఎన్నికలను రద్దుపరచి క్రొత్త ఎన్నికలను జరుపగలరు. మరియు ముందు జరుగు ఎన్నికల ఏర్పాటులు అన్ని అనుకూలములను ఉంచి చేయించగలరు.

(వోటర్ల దస్కతులు)

(బే)వార్డు ఎన్నికలగూర్చి సభకై దరఖాస్తు

౧౬ అక్టోబరు నాడు బేవార్డు ఎన్నికల సందర్భములో కలిగిన పక్షపాతపు విషయములను తెలుపుకొనుటకై యొక పబ్లిక్ మీటింగు వివేకవర్ధినిలో ౨౦ అక్టోబరు నాడు సాయంత్రము ౫ గంటలవేళ సమావేశపరచుటకై అనుజ్ఞ నిచ్చుటకు దరఖాస్తు బల్దియా కొత్వాలు గారికి పంపుకొనబడినది. దీనికి పాండురంగరావు బి.ఏ. ఎల్ ఎల్ బి గారు అధ్యక్షులుగా నుందురనియు, రాజకీయ విషయములు చర్చించబడవనియు తెలుపబడినది.

నగరపు ఎన్నికలనుగూర్చి సమస్థమీ? కొభిప్రాయములు

... నేటిసా...

... తమ భరించియు ... వేశము ... తహోషణము జేసినది, ... యము గాను. ... క్రమముగా నుపయోగించి లుగజేయుటకు పనులు ... ద్వారా చేయగల దర్పనము ... యుండుకోవలెను. ... యముతెట్టివో తెలిసికో ... యుంచు ... కలుగును. యుండు ... యమభవము ... తెలుపకుండుట లేదు!

కనుక సాధారణముగా వోట్లు ఉపయోగింపబడినవని చెప్ప వచ్చుచున్నది... కొన్ని చోట్ల, ఆ యుద్ధములు, కత్తులు, ఉపాకులు ఉపయోగింపబడినవని వదంతులు ఉన్నవి. కొన్ని చోట్లకై ఆత్తో కొట్టుకొనిరి. మతసంబంధమగు దురభిమానముకల వారు ఈ సందర్భమున తటాలున దీర్ఘ నిద్రనుండి మేల్కొనిరి. ఈ ఎన్నికలలో మతవైషమ్యములు బలపడుచున్నవని మాకు తెలియుచున్నది... కొనిమతమును రాజకీయముతో చేరదగదు. ముందు ప్రజాసమూహములు తమ భావములను జాగ్రత్తగా అదుపుకొను పాఠమును గ్రహించగలరు. కాని మూడువత్సరములకొకసారి మతావేశమును ఇట్లు పట్టించుకొని, మన హైదరాబాదు జాతీయత ఎప్పుడు అస్తిత్వమునకు రాకలదో దానికేమి మతము మీద ఇదియొక క్రొత్త అనుభవము, కనుక విశేషము గానే యున్నది

[రహబరె దక్కన్]

ఇప్పుడున్న హాల్కాలను గూర్చి అన్ని సమానముగా నుండునట్లు చేయవలసియుండును. ఇప్పుడున్న పద్ధతిలో అన్నిటికంటె చిన్న హాల్కాలో ౨౦౦౦ వోటరులు, అన్నిటికంటె పెద్ద దానిలో ౧౨౫౦౦ వోటరులున్నారు..... ముందు హాల్కాలలో నింత అంతర మున్నట్లు చూడవలయును

ఎన్నికల యుద్ధరంగము

ఎన్నికల సందర్భమున కొన్ని చోట్ల పోట్లాటలకొను పరిస్థితులు ఏర్పడినవి... నారాయణ రావు, నారాయణ దాసు గార్లు ఇరువురు అభ్యర్థులుగా నుండిన వోట ఇరుపక్షములవారును కత్తులతో కొట్టుకొనబోయిరి. అపకీర్తి నవాబు బహాదర్ యార్ జంగు గారి ఉపన్యాసము జరిగినదని, అబ్దుల్ వాహబు రామచంద్ర నాయకు గార్లు అభ్యర్థులుగా నుండిన వోటను, మాసాబ్ ట్యాంకును, అబ్దుల్ ముఖ్తదర్ ఖాను గారు అభ్యర్థులుగానున్న చోటును తీవ్రత హెచ్చెను. పై రెండు చోట్లలోను ఒక్కొక వ్యక్తి చచ్చెను. ఇట్టి సన్నివేశము కలుగకుండ ఉండవలెను. పురపాలక సంఘమువారు ఇకముందు ఏర్పాటులు ఇప్పటికంటె ఎక్కువ దారముగా చేసి, వోటరులకు సాధ్యమైనన్ని సౌకర్యములు కలిగించవలయును. ఇప్పుడు కలిగిన అనుభవముల వలన గుణపాఠములు నేర్చుకొనవలయును

"సుబహెదక్కన్" ౧౯-౧౦-౪౨

ఈ పత్రికలో ఎన్నికల సంరంభమును గురించి ప్రధానవ్యాసము నేమి యుండెను. ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు వచ్చుచుపోవుచున్న మోటారుబస్సుల చార్జి తగ్గించవలయునని సూచన చేసెను. ఏకాంతచిత్తత!

ముష్షీరె దక్కన్ ౧౯-౧౦-౪౨

ప్రభువుగారి ప్రశంస

హైదరాబాదులోని మహమ్మదీయ విద్యాంసులు మత గురువులు మొదలైనవారు ౨౦౦ మంది దస్కతులతో ౧౮ అక్టోబరు నాడు ఒక ప్రశంసాపత్రమును సు. ఘ. వ ప్రభువుగారికి, మన ప్రధానమంత్రిగారి ద్వారా సమర్పించిరి

దీనిలోని సారాంశమేమనగా, ౧౯౪౨ ౧౯౪౩ హి జిరీ నాడు ప్రభువుగారు అనుగ్రహించిన ఫర్మానా వలన శ్రీవారి మతభావముల విషయమున జనులలో కలిగిన అనుమానములు తొలగిపోయినవి. ఇట్టి అనుమానములు కొన్ని దినములనుండి ప్రజలహృదయముల కలవరపరచుచుండినవి. ప్రభువుగారి యొక్క కలము పోటు హైదరాబాదులోని మహమ్మదీయులకే కాక యావత్ప్రపంచములోని మహమ్మదీయుల మానసము లను కూడ తృప్తి పరచినది.

దస్కతులు చేసినవారిలో కొందరు ఉస్మానియా విశ్వవిద్యాలయము యొక్క ప్రొఫెసరులు కూడ కలరు. వీరందరు ౧౬ వ నాడు పగలు ౧౧ గంటలవేళ సభచేసి ప్రశంసాపత్రమును సిద్ధపరచిరి.

దీవానీ బల్దా న్యాయస్థానము

డా. షాహిద్ అలీఖాన్ సాహెబ్ గారు మొదటి వాజము గా నియోగించబడి చార్జి పుచ్చుకొనిరి,

పురోద్యాన విద్యుద్దీప ప్రారంభోత్సవము

(ప్రభువుగారిచే జరుపబడుట)

పురోద్యానములో విద్యుద్దీపముల ప్రారంభోత్సవము ను ప్రభువుగారు పలుపుట(?) కైగంటలకు నిర్ణయింపబడియుండె ను. ఆనాడు పురోద్యానము వివిధవర్ణ పతాకములతోను, తోరణములతోను అలంకరింపబడెను. ప్రభువుగారి డేరా ముందొక జలయంత్రము విద్యుత్పద్ధతిపయిన అమర్పబడియుండె ను. ఇదిముఖ్యమైన యంత్రము చేసినవారు చేసిరట. సాయంత్రము ౫ గంటలవేళ అతిథులరాక ఆరంభమై ౬ గంటలవేళ అయినది.

ప్రభువుగారు రాకుమారులు రాకుమారికలు వచ్చినతరువాత దయచేసిరి. నగరాభివృద్ధి సంఘాధ్యక్షుడగు రాకుమారుడును సంఘమువారును స్వాగత మొసగిరి. అతిథులందరు వినయపూర్వకముగా వందనములర్పించిరి. తేపడు త్రాగుటమైన తరువాత ఒక స్విచ్చుద్వారా ప్రభువుగారు దీపోత్సవ మారంభించిరి.

నగరాభివృద్ధి సంఘాధ్యక్షుడు వినతిపత్రము చదివి ఉత్సవము జరుగగోరిరి. దానికి ప్రభువుగారు తగినవిధముగ ప్రత్యుత్తరమొసగిరి. వార్తాసంగములు రేడియో ద్వారా వ్యాపింపజేయబడినవి. బాణాసంచా కాల్చబడినవి. అతిథులతో ప్రధానమంత్రిగారు గౌ. రెసిడెంటు, సాలార్జంగు బహద్దరు మున్నగువారుండిరి. వచ్చినవారందరు రాత్రి ౯ గంటలవరకు వినోదముల జూచుచుండిరి.

రాకుమారుని వినతిపత్రము

వాలాషాన్ కల్నల్ (ప్రిన్స్) మొఅజంజా బహాదర్ గారు క్రిందివినతిపత్రమును చదివిరి. —

"శిష్టరంట్ జనరల్ హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్, ఆసఫ్ జాహ, ముజఫరుల్ ముల్క్ వల్ మమాలిక్, నిజాముల్ ముల్క్, నిజాముద్దౌలా, నవాబ్ సర్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ బహాదర్, ఫతేజంగు, జి. సి. యస్. ఐ, జి బి. ఇ. గారికి

మహాఘనతవహించిన ప్రభూ,

తమ రజతజన్మదినోత్సవ సందర్భమున ఇచటికి విచ్చేయుటకు మహాప్రసాదించి, యీసుముహూర్తమున ఆరంభించబడిన పురోద్యాన విద్యుద్దీపముల ప్రారంభోత్సవము జరుపుటకు అనుగ్రహించుటకు ని తమరికి కృతజ్ఞతాపూర్వకముగ మా గౌరవము నాకు లభించినది.

యీ పురోద్యానము చిరకాలమునుండి తమ ప్రత్యేక శ్రద్ధకు పాత్రమైయున్నది. ఈ ఉద్యానమందు తమపరిపాలనాకాలములో దివ్యమైన భవనము లనేకములు కట్టించబడినవి. అయినను రాత్రివేళ మంచి వెలుతురుండుటకు దీపములవసరమైయుండెను. నగరాభివృద్ధి సంఘాధ్యక్షుడనైన నేనిప్పుడు ఆ లోపమును పూర్తిచేయుటకు ప్రకటించుటకు అవకాశము నాకు లభించినందుకు ఆనందము సంతృప్తి చెందినది. నగరాభివృద్ధిసంఘమునకు అధ్యక్షుడనైయుండి మహాఘనతవహించిన తమరికి స్వాగతమిచ్చుటయే నా మొదటి బహిరంగ కృత్యముగానుండుటయు, తమ జన్మదినోత్సవములో తమకు హృదయపూర్వకముగా, గౌరవముతో మా సంతోషమును తెలుపుచు తమరికి దీర్ఘాయురారోగ్యైశ్వర్యములకై భగవంతుని ప్రార్థించుచు, ప్రస్తుత ప్రారంభోత్సవమును జరుపవలసినదిగ తమ్ము ప్రార్థించుటయు నా భాగ్యవిశేషమని నేను తలంచుచున్నాను. వెలుతురుతో చీకటిని పారద్రోలుటయొకటే తమ పరిపాలనములో ముఖ్యమైనది. దానికి యీ విద్యుద్దీప ప్రారంభోత్సవమెంతయు తగియున్నది

నగరాభివృద్ధి కార్యాధ్యక్షుడనగు వాలాషాన్ కల్నల్ (ప్రిన్స్) మొఅజంజా అర్పించినది

హైదరాబాదు (దక్కన్),

౨౨ అక్టోబరు, ౧౯౪౨,

ఈ వినతిపత్రము ఒక అందమైన భరిణలో బెట్టి, దీపములన్నియు వెలిగించినప్పుడు పురోద్యానము యెట్లుండునో చూపించు వెండిబంగారు చిత్రముతో గూడ సమర్పించబడినది.

ప్రభువవారి జవాబు

సు. ఘ. వ. నిజాం ప్రభువుగారు ఈ వినతిపత్రమునకు క్రింది విధముగ జవాబిచ్చిరి.

"ప్రిన్స్ సాహెబ్, మీ వినతిపత్రమును ఆదరముతో వింటిని. మీరుదే కి అధ్యక్షుడవై అభివృద్ధి ప్రజల క్షేమమును భాగించుటకు వివిధకార్యములను చేయుటయందు త్వరత్వరగా ముందుకునడచుచున్నదని వినుటకు నేను సంతోషించుచున్నాను.

నా జన్మదినోత్సవ సందర్భమున వారి సంతోషములను శుభాకాంక్షలను నాకు తెల్పినందులకు నాకెంత సంతోషమైనదో వారికి తెలియజేయవలసినదని నేనిపుడు నిన్ను కోరుచు, పురోద్యానమందలి దీపముల ప్రారంభోత్సవమును, అత్యధికానందముతో జరుపుచున్నాను."

వాణిజ్య పార్లమెంటు సభల పాలనము

[illegible]

టాస్సాద్దుగారి రాక

[illegible]

ఉస్మానియా పట్టభద్రుల సంఘము

[illegible]

జనరల్ ఇన్స్పెక్టరు రాక

[illegible]

అభ్యర్థిత్వము వదలుకొనుట

[illegible]

అదాలతు ఇన్స్పెక్టరు జనరలు

[illegible]

స్పెషల్ రైలు గుత్తేదారు ఫరారైన తర్వాత

[illegible]

సికిందరాబాదు హిందువుల మొఱ ఫలించుట

[illegible]

కార్యాలయంలో అల్లరి

[illegible]

బ్రిటిష్ ఇండియా పార్లమెంటు

[illegible]

ప్రభువుగారి సింహాసనాధిష్ఠితదినము

[illegible]

సిద్దిపేట యుత్సవసభ

[illegible]

రేడియో వార్తా ప్రచార విధానము

[illegible]

గుల్బర్గా ఆటకొండ్ర రాక

[illegible]

ఉస్మానియా రైల్వే మోటారుబస్సుల టైములు

[illegible]

పురపాలకసంఘమువారి ఆహ్వానము

రామచంద్ర నాయకుగారి నిరాకరణము

[illegible]

ట్రైనింగు కాలేజీ పట్టపరీక్షలు

[illegible]

బల్లారీ కోర్టు సైన్య విన్యాసము

[illegible]

మ. ఘ. న. ప్రభువుగారి ఔదార్యము

[illegible]

పరిధానమంత్రిగారి ఔదార్యము

[illegible]

పట్టభద్రుల సంఘము

[illegible]

బాలుడైన సినిమా ప్రొప్రైటరు

[illegible]

గోలకొండ పత్రిక
శ్రీభావనామ సం॥ ఆశ్వీయుజ బ॥ 3
గురువారము

వితంతూద్వాహశాసనము

—:—

"సంప్రదాయ సిద్ధాచారముల నవలంబించు మతముగాని, తద్విరుద్ధమైన మతముగాని యసత్యము చాటున నిలువజాలవు." అని అక్బరు చక్రవర్తి చెప్పినాడందురు. ఇది సత్యము. దేవుని యెదుట సత్యదృష్టిలో యీ రెండును నిలువజాలవు. సత్యమొక్కటే యెల్లప్పటికిని విజయవంతమగును.

మన రాష్ట్రములో వితంతూద్వాహ శాసనము కావలెనని బహుకాలమునుండి ఆందోళనము జరుగుచుండెను. మా పత్రికలో సహితము గుప్తయుద్ధములీవిషయమున జరిగెను. అనేకసభలలో తీర్మానములు కావింపబడెను. శాసనసభలోనే అనుకూలప్రతికూలోపన్యాసములు ప్రజానాయకులనబడువారు "గంభీరము"గా గావించిరి. ఉత్తరహిందూస్థానమునుండి గొప్పగొప్పవిద్వత్తుగలవారు దిగుమతి యయ్యెను. "వేయున్నివక్క" వేదములు తమయింటకలిగిన పండితప్రకాండులు తమయుపన్యాసములచే జనులను కింకర్తవ్యతా మోఘ్యములో బడనూకిరి.

ముసల్మాను సోదరులుకూడ దీనిలో జోక్యము కలిగించుకొనిరి. కొందరుముసల్మానులు తమ మతములో బాహాటముగా నిరాఘాటముగా వితంతువులకు ఎన్నిమారులు వివాహములు చేయుటకంగీకరించినను పాపము దిక్కుదోచని హిందువులసహాయార్థమై వారివేదాదిగ్రంథముల పవిత్రతను యథాస్థానములో నుంచుటకై శాస్త్రములనింతో యింతో యర్థము జేసుకున్నామని చెప్పుచు సనాతనులకు సహాయము చేయుటచే శాసనమునకు ప్రతికూలముగా ప్రచారము చేసిరి. పాపము వారికి హిందూమతముపై యెంతఅభిమానమో! ముఖ్యముగా మన సహపత్రికాధిపతులు రయ్యతు, కార్యదీప్, సానుభూతి [మొదటి యెడ— సనాతనులయెడ] చాల ప్రశంసనీయముగా నుండెను. ఒకబాలిక మూట ౧౦ ఏండ్లలో ౧౧ ఏండ్లలో వ్యక్తురాలట ఆమె నిచ్చునో సంతానమును గొనిపోయి శాసనసభలో మేజలపైనిలువబెట్టవలెనండెను. యీమె చిన్నదికాని అప్పుడే ఎల్లరు రావలెనట. కావున హిందూఆచారముల ప్రకారము నడచుకొనుట వర్తించునా? కిపోయిన బాగుండునని అనిరి పెక్కుమంది.

దీనికి సిద్ధాంతము జరుపుచుండెను శ్రీయుత వామనరాయలు గారు పక్షపాతముగా నొకదిక్కుకు పోరాడుచుండిరి ధర్మకరు గారి పక్షములకు రాజాగిరిరావుగారున్ను ఇట్టివారొకరిద్దరుని బాహాటముగా ప్రతికూలముగా వాదించిరి. ఇటీవల వీరికి తోడు అతియాక్ నాజంగారగు నారాయణరావుగారు. వారుచూపించిన ఆక్షేపణములు చాలముఖ్యమైనవి. కాన అవి యుందుదహరింతుము.

(౧) ఈశాసనము హిందువులమతములో దఖలిచ్చునది.

(౨) బ్రిటిషిండియాలో చేసిన శారదాబిల్లువంటివి. లాభప్రదములు కావు.

(3) ఇది శాసనమైనను లాభములేదు.

(౪) శాస్త్రములు దీనినొప్పవు.

(౬) నిజాం రాష్ట్రములో విశేషసంఖ్యాకులు సనాతనులు. ఇవి ముఖ్యమైన ఆక్షేపణములు. వీనికి బాగుగానే రాజా విశ్వేశ్వర్‌నాథుగారు జవాబిచ్చిరి. ఆవివరములిదివరకే ప్రకటింపబడినవి. అయినను మేమును కొంత జవాబీయ దలచినారము.

(౧) ప్రభుత్వమువారు మతములో దఖలీయగూడదట. కాని యిదివరకిచ్చినవాటికేమి జవాబు? హిందూధర్మశాస్త్రమంతేయు బ్రిటిషిండియాయొక్క హైకోర్టులవల్లను, ప్రీవీకౌన్సిలువల్లను తల్లక్రిందైపోయినది. పీనల్‌కోడులో హిందూధర్మశాస్త్రవిరుద్ధమగు దఫాలున్నవి. హిందూపీనల్‌కోడులో బ్రాహ్మణుడు శూద్రుని చంపిన కొద్ది ప్రాయశ్చిత్తముతో శుద్ధుడగును. శూద్రుడు బ్రాహ్మణస్త్రీని వివాహమాడిన వారికి పుట్టినవారు చండాలురు. కాని సివిల్‌మేరేజి శాసనమున్నదను. ఇంకెన్ని యిట్టివిరుద్ధములు చాల జరిగినవి. జరుగుచున్నవి.

(౨) శాసనమువలన బహుళసంఖ్యాకులకు లాభములేకపోనిగాక, ఒక్కరికైనను లాభముండిన చాలును. పీనల్‌కోడులో ధర్ములకై కొన్ని దఫాలున్నవి. కాని యీ ౩౦ ఏండ్లలో ఒకధర్మకూడ విచారింపబడలేదు. ఆదఫాలు తీసివేయలేదెందుకో?

(3) హిందువులనగా సనాతనులేఅట. ఏవేదములో నున్నదీమాట! అసలు హిందూశబ్దము వేదములో కాని ప్రామాణిక శాస్త్రమందు ముందు చూపించుడు. తరువాత పురాణములందైనను చూపింపుడు. మరియు సనాతనులనగా ఎవరు? దీని నిర్వచనము తెలుసుకొనుడు. వేదముల నొప్పుకొనువారందరును సనాతనులే కాని మేము చెప్పినట్లు చేయువారే సనాతనులని నారాయణరావుగారివంటి వారుశాసించినారా?

(౪) ఇది శాసనమైనను లాభములేదు. అట్లైన మీరింత యాగ్రహమేల చేయవలెను.

(౫) శాస్త్రములు వితంతువివాహమును ఒప్పవట. ఇక్కడనే యున్నది మీకుమాకు తగాదా. మేమొప్పునందుము. మీరు లేదందురు. మాకును ఆధారమున్నది. మీరు ౧ నెట్లో ఆధారములు చూపించుచున్నారు. ఇక నిర్ణయింపవలసినదెవరు? వితంతువే!!

స్వామి వివేకానందులవారినొకరుఇట్లడిగినారట "వితంతూద్వాహ విషయమున మీయభిప్రాయమేమి?" అనిదానికి స్వాములవారి ప్రత్యుత్తరము "అది నుసకెందుకయ్యా ఆవిషయమును వితంతువే నిర్ణయించుకొనగలదు" అన్నారట.

(౬) నిజాం రాష్ట్రములో విశేషముగా సనాతనులే యున్నారట. ఈపట్టి వారెట్లు తయారుచేసిరి. నా రేమైప్రాంతములలో పోయి జనుల వోట్లు తీసుకొన్నారు? "సనాతనులు" అంటే పూర్వాచారులని యభిప్రాయము కాబోలు అయినను ఈయర్థము ఏశాస్త్రమందును గానరాదు. మన వాదమునకై ఉన్నదనుకొందము లెండి. అట్లైనను వితంతూద్వాహమును జిల్లాల్లాలు గ్రామగ్రామములూ కావలెనని బహుళసంఖ్యాకు లొప్పుకొనినారు నగరములో నెన్నియో సభలలో నిది నిర్ణయింపబడినది. జోగిపేటలోని అఖిల నిజాంరాష్ట్రాంధ్రమహాసభలో నిది సర్వాంగీకారము బడసెను. అంతట నిండుసభలో ఏ పదిమందితో వ్యతిరేకముగా చేతులెత్తలేక యెత్తిరి. దేవరకొండసభలో (అదియు నిజాం రాష్ట్రాంధ్రమహాసభ) సర్వప్రాంతముల నుండి వచ్చిన ప్రతినిధులతో కూడిన సభ,) అందుకు బహుళసంఖ్యాకులచే నీశాసనమునామోదించిరి. మరియు నానాసభలు కేశవరావుగారి కభినందనము లిచ్చుచు తీర్మానములంపిరి. కావున జనుల యాదరము దీనికి అధికముగా కలదనివిశదము.

ఏది యెట్లున్నను నొక్క విషయముగమనింపవలయును. "సనాతనులు" వివాహమాడిన పునర్భువులను వెలిపెట్టుదురుగాక. వారితో బాంధవ్యములనుగాని భోజనాది వ్యవహారముగాని మానుకొందురుగాక. కాని యిట్టి వివాహితపునర్భూస్త్రీకి జనించిన సంతతికి వారి తల్లితండ్రుల ఆస్తిపై హక్కులేదని శాసించుటకు సనాతనులెవ్వరు? యీ శాసనఫలితమింతే. వితంతుసంతానమునకు వితంతువుయొక్కయు వితంతుభర్తయొక్కయుఆస్తి సంక్రమింపవలసినదనియు ఆయాస్తి సంబంధములేని సనాతనులకు గాని యితరులకుగాని సంక్రమించకూడదనియు నీశాసనఫలితమింతే! కాని శాసనమైనంతనే ప్రతివితంతువును పట్టుకొనిపోయిన వితంతువును చేయరు. మొత్తముపై ఈశాసనముకావించిన ప్రభుత్వము చాల కృతజ్ఞతకు పాత్రమైనదనుటలో నేమియు సందేహములేదు.

—

గోలకొండ కవులసంచిక

మొదట శ్రావణమాసాంతమువరకు కవులు తమతమకవితనుపంప నిశ్చయించితిమి. తర్వాత భాద్రమాసాంతముచేసితిమి. తర్వాత విజయదశమి గడువయ్యెను. ఇంకను దినములిద్దరు ముగ్గురు పంపుచునేయున్నారు. ఇట్లు చేయుటచేత మేము సకాలమునకు సంచికనుప్రకటించుట దుస్తరమయ్యెను. ఇక వారమురోజులే గడుచున్నది. ఈతర్వాతవచ్చినపద్యములను ప్రకటింపమని తెలుపుచున్నాము.

సంచిక కార్తికపౌర్ణమివరకు వీలైనంత శీఘ్రముగా వెలువరించుటకు ప్రయత్నింతుము. ఇది శాశ్వతముగా నుండు గ్రంథము కావున వీలున్నంతవరకు బహుళసంఖ్యాకులగు కవులస్థానమియ్యగోరియున్నాము. కావున నించుక యాలస్యమైనను క్షంతవ్యులము.

పూర్వకవులపట్టికను ఒకగా ౧౩౦౦ ఫసలీకన్నను పూర్వముండిన కవుల పేర్లు ప్రకటితముద్రితగ్రంథములపట్టికను వివరములతో సహా ఇదే సంచికలో అనుబంధముగా ప్రకటించుచున్నాము. ఈవిషయమున పాఠకులు మాకు తోడ్పడుట లేదు. తమతమ ప్రాంతములలో నెందరో విస్మృతులైపోయిన కవులున్నారు. అట్టివారి కవితలను వ్రాసినకవుల పేర్లతో చెదలుపట్టి చివికి నుసియై మట్టిలో, మంటలో గలిసిపోవుచున్నాయి. కేవలము దసరాపూజకే పనికివచ్చు తాటియాకుల కట్టల అభిమానులును, వంశీయులు ఆ కవుల యాత్మల తృప్తికైనను ఒకసారి దులిపితెరచి వాటివివరములను మాకు వ్రాసిపంపినను వానిని ప్రకటించినచో, యెప్పుడైనను వానిని ముద్రించుట కవకాశము కలుగును. కావున నిజాంరాష్ట్రాంధ్రుల లీయవకాశమును జారవిడువక మాకు తోడ్పడుదురని ప్రార్థన.

—

మాలవ్యా మహాత్ముని బ్రతిమాలుకొనుట

గాంధిగారి వాఙ్మూలము

అఖిల భారత కాంగ్రెసు మహాసభ

౨౦ అక్టోబరు

అక్టోబరు ౨౦వ తేది ౧౪ గంటలకే పు కార్యనిర్వాహక సభ జరిగినది. వార్ధాసభకు రానివారికి విషయములు బోధపడుటకు మహాత్ముడు తన ప్రకటనను గూర్చి సభలో సంగ్రహముగా వివరించెను. తరువాత చర్చ జరిగినది సభ్యులందరును గూడ చర్చలో పాల్గొనిరి. „ప్రస్తుత సమయమున మహాత్ముడు కాంగ్రెసును వదలినచో చాలచిక్కులు కలుగును" అని చాలమంది తెలిపిరి. తరువాత నూలుచందాను ఖద్దరును కట్టుటను గూర్చి గూడ చర్చ జరిగినది. నూలుచందాను సభ్యులందరును చెల్లింపవలెననునిబంధనను అమలులో పెట్టుట సాధ్యమా అనిగూడ సభ్యులు చర్చించిరి. ఇపుడు చాలమంది ఖద్దరును కట్టుటలేదు, ఖద్దరును కట్టవలెనని వారిని నిర్బంధించుట సాధ్యము కాలేదు." అని ఖద్దరును నూలుచందాను ప్రతికూలురగువారు తెలిపిరి.

అక్టోబరు ౨౦ నాడు నాలుగు గంటలకే పు చర్చ జరిగిన పిమ్మట క్రింది ప్రకటన చేయబడెను. „పార్లమెంటరీ బోర్డు యిప్పటివలె నే నియమిత సంఘముగానే యుండవలెనా లేక సభ్యులచే యెన్నుకొనవలెనా? అను విషయమును గూర్చి గూడ చాల చర్చ జరిగినది. సభ్యులను ఎన్నుకొనవలెననియే చాలమంది తెలిపిరి. శ్వేతపత్రమును తిరస్కరించుట ప్రజాప్రతినిధి సంఘము నెన్నుకొనుట, సంస్థానముల ప్రజలకును, కాంగ్రెసునకుగల సంబంధము, కొంతమంది కాంగ్రెసు అధ్యక్షుల అభిప్రాయము కోరదగిన ముసాయిదాలో అగింపక పోవుట మున్నగు విషయములున్నవి. అవి చర్చింపబడలేదు. మాళవ్యాగారు నేషనలిస్టు పార్టీ నేర్పడుటకు కారణమగు సాంఘిక పరిష్కార తీర్మానమును గూర్చి చర్చజరిగినది."

గాంధి మహాత్ముని రాక

మహాత్ముడు కలకత్తా మెయిలులో అక్టోబరు ౨౦నాటి ఉదయమున మాతుంగ స్టేషనున కువచ్చునను విషయము సన్మానసంఘము వారికిని రైల్వేవారికిని గూడ తెలియును గాని వారు దానిని రహస్యము గానుంచిరి. రైల్వే పోలీసువారు మాతుంగ రైలు స్టేషనువద్ద పోలీసు భటులను నిలుపుమండగా కొందరు పౌరులు వారిని అడిగిరి. ఇదిరహస్యము చెప్పరాదని వారనిరి. తరువాత ఉదయము ౭ గంటలకు యిద్దరు కాంగ్రెసు వాలంటీరులు, సర్దారు వల్లభాయి పటేలు కే.ఎఫ్. నారిమను, భూలా భాయి దేశాయి గార్లు మున్నగు నాయకులును అచటికి వచ్చిరి. కొన్ని వందలమంది ప్రజలు గూడ చేరిరి. అచటమాతుంగ స్టేషను బొంబాయికి ౧౨ మైళ్ల దూరమున నున్నది. సాధారణంగ అగని కలకత్తా మెయిలు రైలు అక్టోబరు ౨౦నాడు ఉదయమున ౭గం౹౹ల ౨౦ని౹౹లకు జేరినది. మాతుంగ రైలు స్టేషను నుండి మహాత్మ డొక్క డు మాత్రమే దిగెను. వెంట నే నాయకులు మహాత్మునకు స్వాగతమొసంగిరి అచట చేరిన ప్రజలు రైలులో నున్న ప్రయాణీకులు గూడ జయ ధ్వనులొనరించిరి రైల్వే ఉద్యోగులు ప్రజలను సద్దుబాటు చేసిరి. మహాత్మా గాంధి, సర్దారు పటేలు, నారిమను గార్లు, భూలా బాయి గారి కారులో నెక్కిరి. భూలా భాయి గారి కుమారుడు ధనూభాయి గారు కారును వర్లీకి నడిపించిరి. అపుడు మిల్లులకు వెళ్లుచున్న పనివాండ్రును, పాఠశాలలకు పోవుచున్న విద్యార్థులును దారిలో మహాత్ముని మార్చి జయధ్వనులను చేసిరి. మహాత్ముడు గ్రామనగరములో తన విడిదికి రాగా సేవలంటీరులు వందనము లర్పించిరి.

* * * *

అక్టోబరు ౨౦వ తేది మధ్యాహ్నము ౧౦టి గంటకు సర్దారు వల్లభాయి పటేలు గారు భారత కాంగ్రెసు వర్కింగు కమిటీ సభను ప్రారంభించిరి. మహాత్మ గాంధి వల్లభాయి, మౌలానా ఆజాదు, నారిమను, సరోజినిదేవి, జయరాం దాసు, సయ్యదు మహమ్మదు గార్లు మాత్రమే సభకు వచ్చిరి అమరావతినుండి వామనరావు జోషిగారు వ్రాసిన లేఖను మహాత్ముడు మొదట చదివెను „అని గారికిపోటీగా కాంగ్రెసు వారు అభ్యర్థిని నిలువబెట్టలేదు. ఇపుడు జాతీయతకు విరుద్ధాభిప్రాయములుగల ఒకవ్యక్తి అని గారికి పోటీగా నిలచెను. ఇపుడు కాంగ్రెసు వారు అని గారికి వోటు చేయవలెనా? లేక తటస్థులుగానుండవలెనా? అని గారికే కాంగ్రెసువారు వోట్లనియ్యవలెనని కోరుచున్నాను." ... జోషి గారు నాసిక్ నిరూపణ సభనాలోచించిరి ... వల్లభాయి గారు జోషి గారికి ప్రత్యుత్తరమును పంపిరి. „మహాత్ముడు మీరు వ్రాసిన లేఖను కార్యసంఘమువారు చూచిరి. కాంగ్రెసు పక్షమునకు కాని అభ్యర్థికి కాంగ్రెసువారు వోట్లనియ్యగూడదు. కావున కాంగ్రెసు వారందరును అని గారికే వోట్లనియ్యవలెను అటులవోటు చేసినంతమాత్రమున సాంఘిక పరిష్కారమును గూర్చి అని గారి అభిప్రాయములను వోటు చేసినవారు అంగీకరించిరని యితరులు తలచుటకు వీలులేకుండ ప్రకటన చెయ్యవలెను." అని వల్లభాయి గారు జోషి గారికి వ్రాసిరి. మహాత్ముడు రాగానే గ్రామనగరము సందడిమయమై యధికమైనది. మహాత్ముని సందర్శించుటకు వేలకొలది ప్రజలను మహాత్మునితో సంభాషించుటకు చాలమంది నాయకులును వచ్చుచుండిరి.

౨౧ అక్టోబర్

నాయకుల రాక

అక్టోబరు ౨౧ నాడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాదుగారు వచ్చిరి. ౨౧నాడు మహారాష్ట్రమును బాబురాజేంద్రప్రసాదు డాక్టరు బిధనచంద్రరాయి డాక్టరు అన్సారి డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగార్లు, మున్నగు నాయకులు మున్నగు నాయకులుమరి ౧౫౦ మంది ప్రతినిధులును వచ్చిరి రాజగోపాలాచారి గారు రాజాజీని పటేలు గారికి తంతినంపిరి గాని రాకతప్పదు వెంట నే బయలు దేరవలెను అని పటేలు గారు మరల రాజగోపాలాచారి గారికి తంతివార్త పంపిరి గావున రాజగోపాలాచారి గారు ౨౧నాడు మదరాసునుండి బయలుదేరిరి. గాంధి మహాత్ముడు నాయకత్వమును వదలుటను గూర్చిన విషయమును రాజగోపాలాచారి గారికి తెలిపి యుండలేదు.

„మహాత్ముడు నాయకత్వమును వదలినచో చాల నష్టము కలుగును గాన స్థాయిసంఘ సభ్యులందరును మెల్లప్పుడును ఖద్దరునే కట్టవలెనను సవరణను నేను స్థాయి సంఘసభలో ప్రతిపాదింతును" అని అబ్దుల్ కలాం ఆజాదు గారనిరి. „మహాత్ముడు సామాన్య ప్రజల దృష్టిలో కాంగ్రెసును వదలినచో కాంగ్రెసు ప్రతిష్ఠ తగ్గిపోవును. మహాత్ముడు కాంగ్రెసును వదలినను కాంగ్రెసుకొరకే పని చేయుచుండు" అని సయ్యదు మహమ్మదు గారనిరి „ఈ విషయమున నేడు ముచ్చటించు విషయమును నిర్ణయించుటకు మహాత్ముడే సర్వవిధముల సమర్థుడు మహాత్ముని ప్రకటనలో అన్నివిషయములును స్పష్టముగానున్నవి" అని జయరాం గారనిరి

౨౧ నాడు తిరిగి యుదయమున ౯ గంటలు మొదలు మధ్యాహ్నము ౧ గంటలవరకును కార్యసంఘము వారేర్పరచిన ఉపసంఘసభ జరిగినది బి. సి. రాయి గారు గూడ ఉపసంఘ సభ్యుడుగా నియమింపబడెను. గాంధి, దేశాయి, రాయి, ముష్షి, పట్టాభి, జయరాం దాసు గార్లు కలసి ఆలోచించిరి. „మహాసభకు ౭౦౦౦ మంది ప్రతినిధులుండుటవలన పని సరిగా జరుగుటలేదు గాన ప్రతినిధుల సంఖ్యను చాలతగ్గింపవలెను, అని ఉపసంఘ సభ్యులందరును ఏకగ్రీవముగా నిశ్చయించిరి.

ముఖ్యనాయకులకందరికిని మహాత్ముడు బాగుగా నచ్చచెప్పుటచే వారందరును మహాత్ముని నిర్ణయమును మనఃపూర్వకముగా నామోదించిరి. „ఎల్లప్పుడును నేను కాంగ్రెసు సభ్యుడను గానే యుందును. నేను ప్రస్తుతము కాంగ్రెసును వదలినను మనఃపూర్వకముగా నాయొక్క నే సర్వశక్తులను వినియోగించి కాంగ్రెసుకు సేవచేయుచు నే యుందును. అవసరము కలిగినగాని నేను మరల కాంగ్రెసులో చేరను. నేను భారతదేశమునకు వచ్చిన పిమ్మట బీదసాదల ఆర్థిక స్థితిని చక్కబరుచుట, హిందూ మహమ్మదీయ మైత్రి, అస్పృశ్యతా నివారణలను, హరిజనుల అభివృద్ధి యీ నాలుగు ముఖ్య కర్తవ్యములని నేను నిర్ణయించితిని. వీటివలననే జనసామాన్యమునకు నిజమైన స్వపరిపాలనము లభించును గాని యీ నాల్గింటి యందును నాకుగల నమ్మకము మన దేశమునందలి విద్యాధికులలో చాలమందికి లేదు. ఇప్పటివరకును రాజకీయాందోళనములో నేనుకొంచము లేనిచో పనిచేసితిని గాన నిప్పుడా యుద్యోగమును లేకుండ యీ నాల్గువిధములగు కార్యములను నేను కొనసాగింపగోరెదను. వీటితోనే మొదట నేను మాతృదేశ సేవను ప్రారంభించితిని. వీటియందు నా కిప్పటికిని సంపూర్ణమగు నమ్మకము కలదు." అని మహాత్ముడు నాయకులకు నచ్చచెప్పెను. అందరును దీని నామోదించిరి. ఈ నాల్గువిధములగు కార్యక్రమములను మహాత్ముడు కొనసాగించుచున్నచో కాంగ్రెసు వారు చేయవలసిన దేమున్నది? అను ప్రశ్న కలిగినది. యీ నిర్మాణ కార్యక్రమమే నిజమైన రాజకీయవిధానము అని నాయకులలో కొందరు తలచుచున్నారు.

౨౧ వ తేది మధ్యాహ్నము ౧గంటకు వల్లభాయి గారి కుటీరమున కార్యసంఘ సభ జరిగినది. ఈ నెల ౧౭వ తేది మహాత్ముడు చేసిన ప్రకటనను గూర్చి సంఘ సభ్యులు చర్చించిరి. గాంధి మహాత్ముడు యీ నెల ౧౭వ తేదిని చేసిన ప్రకటనయొక్క అనుబంధములో కాంగ్రెసు నిబంధనలకు కొన్ని సవరణలను సూచించియున్నాడు. ఆ సవరణ భావమును సంఘమువారామోదించిరి గాన వాటిని గూర్చి ఆలోచించి ముసాయిదాను సాయంకాలము ౫ గంటలలోగా నివేదిక నంపుటకు మహాత్మ గాంధి, భూలాభాయి దేశాయి, డాక్టరు పట్టాభి సీతారామయ్య, కే.ఎం. మున్షి, జయరాం దాసు దౌలతరాం గార్లను ఉపసంఘముగా నెన్నుకొనిరి.

౨౨ అక్టోబర్

అక్టోబరు ౨౨ నాడు చాల సేపు చర్చ జరిగిన తరువాత కాంగ్రెసు నిర్మాణ వర్కింగ్ కమిటీ వారు „సభ్యులు దేశవాళి నూలుతో గాని ఉదయములో గాని అర్థప్రతిని నింపి తమసంతకములను చేయవలెనియుండును." అని గాంధిగారు చేసిన సూచనను ఆమోదించిరి. దేశవాళిలో మాత్రమే చేయవలెనను సూచనను తిరస్కరించిరి! సభ్యులు కాంగ్రెసువారు దేశవాళి కాని ఖద్దరు గాని కప్పక అమాత్రమైన నేర్చుకొనునట్లు చేయుటయే యీ సూచన యొక్క యుద్దేశ్యము.

కాంగ్రెసు సభ్యులు తప్పక వహించు రాష్ట్రములలో నా క్ట్ టీము అఖిల భారత కాంగ్రెసు కమిటీకి ౧౦౦౦౦ సభ్యుల పంపుటకు హక్కు కలిగి యుండవలెనను తీర్మాన మామోదింపబడెను.

నేటి రాత్రి కాంగ్రెసు నగరము చాల దర్శనీయముగనుండెను సముద్రగర్భమునుండి, వెలువడి ప్రకాశించుచున్న పూర్ణచంద్రుని చూచి బొంబాయి నెలలు, కాంగ్రెసు నగరము వరకును విజృంభించి, చల్లని గాడ్పులు వీచుచుండగా, రాత్రి ౧౧ గంటలకు, గాంధిగారు, నాయకులతో కాంగ్రెసు నిర్మాణ విధానములలో తాను చేయదలచిన మార్పుల ప్రాముఖ్యమును గూర్చి చర్చించుచుండిరి.

వాటిని గురించిన చర్చపై యేటివరకు పనియుండవలెనని సత్యమూర్తిగారు వ్రాసిపంపిన సూచన గాంధిగారికి గాని యితర నాయకులకు గాని సమ్మతము గాలేదు. యేదియో యొకటి త్వరలో పరిష్కారము కావలెనని వారు కోరుచున్నారు. మార్పులను గురించి ... సమస్య లేర్పడుచున్నవని వారే యొప్పుకొనిరి.

ప్రజాసంస్థల తంతి

సంఖ్య హక్కులకొరకు కాంగ్రెసు పోరాడుట

లేవని సంస్థానప్రజాసంఘముల అధ్యక్షునికి తంతివార్త పంపిరి.

విదేశములనుండి కాంగ్రెసుకు రాజీనామా కాంగ్రె సుబట్లను కాంగ్రెసుతోయున్నట్లను సానుభూతిని తెలుపుచు పంపిన తంతివార్తలు చాలవచ్చుచున్నవి.

టోకియోలోనుండి రాసుబేహారిగారు కాంగ్రెసధ్యక్షులకిట్లు తంతివార్తనిచ్చిరి:— „సాంఘిక పరిష్కారమును ని రాకరించుటకు పూర్ణస్వరాజ్యతీర్మానమును బలపరచుటకు అసెంబ్లీలలోను కౌన్సిళ్లలోను ప్రవేశించి ఏకీభావముతో కూడిన ప్రతిఘటనము తెలుపుడు.”

వర్కింగుకమిటీ అక్టోబరు ౨౩ నాడు రెండుగంటలసేపు సమావేశమై చర్చించెను. సి.రాజగోపాలాచారిగారిచ్చటికి వచ్చినప్పటినుండి, గాంధిగారు కాంగ్రెసువదలిపోకుండుటకు గట్టిప్రయత్నములను చేయుచున్నారు. గాంధిగారీసమయమున విరమించుట దేశమునకెంత నష్టదాయకమో వారు వర్కింగుకమిటీయొదుట వివరించిరి. వర్కింగుకమిటీలో ని విషయమై అభిప్రాయభేదము లేర్పడె. రెండుపక్షములేర్పడెను. రెండుపక్షములవారిమధ్య తీవ్రముగచర్చజరిగెను. గాంధిగారికి జొరమునునగుటచే వారికి రాజగోపాలాచారికి మధ్య ప్రాతఃపూర్వకముగు సంభాషణలుజరిగెను.

౨౪ గంటల చర్చజరిగినను ఏనిర్ణయమును చేయబడలేదు.

౨౩ అక్టోబర్

కార్యసంఘసభ అక్టోబరు ౨౩నాడు నివేదికపై కార్యసంఘసభలో ఉదయము ౧౧ మొదలు ౧౧౪వరకు కార్యసంఘ కపైజరిగినది. రెండుగంటలసేపు చర్చజరిగినది

స్థాయిసంఘసభ్యులు ౧౦౦౦ మందియైనను కాంగ్రెసు సభ్యులసంఖ్య ౧౦లక్షలకుతక్కువగానున్నచో అసంఖ్యనుబట్టి స్థాయిసంఘసభ్యు వగూడ తక్కువగా నేయుండును. గ్రామములవారు ౩౦౦౦ మందిని ఎన్నుకొనజాలకపోయినచో మిగిలినవారిని నగరములవారు ఎన్నుకొనగూడదు. నగరములవారు ౨౫ మందినిమాత్రమే ఎన్నుకొనవలెను. ఇండియా ౨౫౦ మండలములుగావిభజింపబడును. ౧౦౦౦మందికొక ప్రతినిధివంతున ఒక మండలమున ఎన్ని తాలూకాలుండి కాంగ్రెసు సభ్యులుందురో అంత మంది ప్రతినిధులను వారెన్నుకొందురు. ఒకమండలమున ౧౦౦౦ మందిసభ్యులులేనిచో అమండలమునకు స్థాయిసంఘములో ప్రాతినిధ్యముండదు. కానిగ౧౦౦౦మందికి తక్కువసభ్యులుగల రెండుమండలములన్నియుకలసి పైబంధవ్యవహారము ప్రతినిధుల నెన్నుకొనవచ్చును. ౧౯౩౪వ సంవత్సరమునకు యూమధ్య నెన్నుకొనబడిన ౩౫౦మందికి మిగిలిన ౨౫౦మందియుమను నవంబరు నెల౨౦వతేదీలోగా, ఆయారాష్ట్రములలో నెన్నుకొనబడవలెను.

„స్వదేశిపరిశ్రమలను వృద్ధిపొందించెదమని తెలుపుచు దేశమునందు చాలమంది చాలసంఘముల నేర్పరిచిరి. వీనిలో కొన్నిసంఘములతో కాంగ్రెసుకు యట్టిసంబంధమును లేదు. కొన్నుప్రజలలో చాలమందికి విలువగూర్చు సంశయము లేర్పడినవి. దేశమునందలి జనసామాన్యమునకే సేవజేయుచు వున చేయునవలెనని కాంగ్రెసువారు మొదలునుండియు కోరుచున్నారు. కాంగ్రెసునిర్మాణ విధానమునందు గ్రామములలో జనసామాన్యభాగమునకు సున్నది. గ్రామములో అంతరించిపోయిన పరిశ్రమలున్నటియు, గృహపరిశ్రమలను కాంగ్రెసువారు పునరుద్ధరించవలెను. ఖద్దరుపరిశ్రమయుక్యమని నేను గాచెప్పనవసరములేదు. అఖిలభారత నూలువడికెడు అసోసియేషనువారు ఖద్దరుపరిశ్రమనుగూర్చి శ్రద్ధవహించుచున్నచో నడచుచుగా జయసాధిచున్నది. అటుల నితరపరిశ్రమలుగూడ బాగుగా జరుగవలెనని కాంగ్రెసు రాజకీయములతో సంబంధము లేకుండ స్వర్ణస్వతంత్రసంఘమువంటి మరియొక సంఘముకూడ నుండవలెను. కావున గాంధిమహాత్ముని కలవోరిప్రకారము గృహపరిశ్రమ సంఘమును కాంగ్రెసుకు అనుబంధముగా నేర్పరచుటకు జెసి కుమరప్పగారికి ఈ సభవారధికారము నిచ్చుచున్నారు. ఈసంఘమువారు గ్రామములలో గృహపరిశ్రమలను వృద్ధిపొందింపవలెను. గ్రామస్థులయొక్క ఆరోగ్యమును నైతిక వృద్ధిపొందించవలెను. ఈసంఘమువారు నిబంధనలను సిద్ధపరచవలెను. కావలసిన పనులనన్నింటిని జరుపవలెను. ప్రదర్శనములను జరుపుచుండవలెను. కాంగ్రెసుమహాసభలతో పాటు ఖద్దరు స్వదేశీపరిశ్రమల నుజరుపవలసిన బాధ్యతను సహాయసంఘమువారుగ్రహించవలెను, భారతస్పిన్నర్సు అసోసియేషనువారును, భారతగ్రామ పరిశ్రమలసంఘమువారును యిటుపై యీ ప్రదర్శనములను జరుపుచుండవలెను ఈ ప్రదర్శనములు ప్రజలను ముఖ్యముగా గ్రామవాసులను ఆకర్షించునవిగా నుండవలెను గానిప్రజలకు శాస్త్ర విషయములను బోధించునవిగానుండవలెను.” అను తీర్మానము లామోదింపబడవలెను.

అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశము

కాంగ్రెసునగరమునందలి విషయనిర్ధారణ సంఘమందిరమున అక్టోబరు ౨౩నాడు రెండు గంటలకు అఖిలభారత కాంగ్రెసుసభసమావేశముజరిగెను. దాదాపు రెండువందల మందిసభ్యులు హాజరైరి. అమందిరమునందుచే కట్టబడిన డేరాలు పిరామిడుబరముగ నందముగనుండెను.

అ.భా. కాంగ్రెసుసంఘసభ ౨గంటసమావేశము జరుగుటకుపూర్వము చాలసేపటినుండియేవిషయనిర్ణయసభామందిరమునందు నాయకులుచేరి ముఖ్యముగ గాంధిగారు విరమించుటగూర్చి చర్చింపసాగిరి.

సరిగ ౨గంటలకు సర్దారుపటేలుగారు మొదటవచ్చిన మహాత్మాగాంధి రాజేంద్రప్రసాదు, రాజగోపాలాచారి,సరోజినిదేవిగారు సభామంటపప్రవేశించిరి.

సర్దారుపటేలుగారు కార్యదర్శి దాఖలుచేసిన ౧౯౩౩-౩౪వ నివేదిక ఆమోదింపగోరుచు ప్రసంగించిరి తరువాత అధ్యక్షపదవిని రాజేంద్రబాబుగారికొసంగుడు వారినిప్రార్థించుచు పలికిరి.

పటేలుగారు అధ్యక్షపదవిని రాజేంద్రబాబుగారికి వదలివట్లుగుర్తుగా ఒకపూలగుత్తినిఒకమాలనుయిచ్చిరి

* * *

రాజేంద్రబాబుగారు కాంగ్రెసునుండి నేను వేరుపాటు యను తెల్పుకుట కష్టమైనదనియు, అయినను యిట్టి కష్టములను భరింపవలసిన అవసరము లేదనియు, కాంగ్రెసువారియోగ్యతను పరిపాలించుటకు యిట్టియవసరము మహాత్ముని వాదనలను తెలిసికొనుటకు యోగ్యతగలదనియు చెప్పి మహాత్ముడిచ్చు చెప్పదలచుకొని న దానిని చెప్పగోరిరి.

మహాత్ముని వాఖ్యాలము

మహాత్ముడు తాను కాంగ్రెసునాయకత్వమునుండి తొలగుకొనుటకిప్పుడు ఒక వాఖ్యాలమును సభవారికి వినిపించి అందుపై సభవారి యభిప్రాయములనడిగెను తాను కాంగ్రెసు నాయకత్వమును వదలుకొనవలెనని చేయుటకైకొంకను వర్కింగుకమిటీసభ్యులు తానుచేసిన సూచనలను కొద్దిసవరణలతో కాంగ్రెసుమహాసభచే ఆమోదింపజేయుటకు యత్నించుచున్నారనియు అవి ఆమోదింపబడినను గూడ తాను కాంగ్రెసు నాయకత్వమునుండి ఖండితముగా విరమించుకొన నిశ్చయించుకొంటినని యు మహాత్ముడు స్పష్టపరిచెను తానుండుటవలన కాంగ్రెసు సాధించవలసిన దానిని సాధించుట ప్రయోజనకరము జరుగలేదనియు, అందువలన దానిని బాధింపలేదనియు మహాత్ముడు చెప్పెను ఖద్దరుమొదలగు కొన్నివిషయములలో తనఅభిప్రాయములు కాంగ్రెసులో ఆ దేశములకు సరిపడుటలేదని మహాత్ముడు చెప్పెను. తాను కాంగ్రెసు వెలుపలనుండుటచే యిప్పటికంటె యెక్కువ దేశసేవ చేయగలనని చెప్పెను.

మహాత్ముని ఉపన్యాసముల ముఖ్యాంశములు గమనించదగినవి.

„ఇండియా స్వాతంత్ర్యమునకు సత్యాగ్రహము చేయుటలో మనశక్తి వినియోగించుటకు యిదియే ముఖ్యమని నేను తలచుచున్నానో దానిని మీరవిషయముగ్రహించి తలచుటలేదు. ఈ దానారకార్యము శక్తి నూలువడుకుట — ఇవిమనశక్తిని వికసింపజేయుటలో ప్రధానమని మీరుగ్రహించునట్లు నేను యోచించుటకు జెప్పిరచనలకులేదు. నేను కాంగ్రెసును వదలిపోవుట విసుగెత్తి కాదు, నిరాశచెంది కాదు మరియేమి అనగా నేనువేరైనచేతప్పని వానుశాస్త్రిగాని మిత్రునిగాని తెలియజాలను.”

„కాంగ్రెసులో శాంతిగానుగడు కట్టుబడిన యేమనసిందవలెనన్నది. అంత సుచక్రపరిభ్రమణమే గాక ముందుకు నడచుటలేదు. నేను చీలిపోయినచేగాని యీచక్ర పరిభ్రమణము తప్పదు. ఇట్లనుటవలన నేను కాంగ్రెసు వెలుపల మరియొక సంఘము నేర్పరతునని యర్థము కాదు. ౭౫ యేండ్లవయస్సులో నే నాపని చేయను. అసలామాటయే నేనను కొనలేదు.”

ఇట్లు మహాత్ముడుపన్యసించి దీనిపై సభలో యిష్టమున్నవారు తమ యభిప్రాయములను వెల్లడించవచ్చునిరి.

అనేక సభ్యులు వెంటనే జవాబిచ్చిరి. ముఖ్యముగా మాలవ్యాపండితుడు మహాత్ముడు కాంగ్రెసు ౧౯౩౪గర యేండ్లు నడిపించినవిమ్మట వదలిపెట్టుటకు అయనకు యేమాత్రము హక్కులేదనెను „మీరు కాంగ్రెసులోనుండి చేయునటువంటిది కాంగ్రెసులోనుండి చేయవచ్చును” అని వారనిరి.

గాంధిగారు మాలవ్యాకు జవాబిచ్చిరి. తనకు సాధ్యమైనచో తాను మాలవ్యాగారికోరికను ఉల్లంఘించను అని మహాత్ముడనెను. కాంగ్రెసునకును దేశమునకును సేవచేయుటకై శక్తిని పెంపొందించుకొనుటకే తాను చీలిపోవుచున్నానని మహాత్ముడుచెప్పెను. తాను వేరుపోవుట తప్పనితర్వాత తనకు తోచినచో ఒకరి ఆహ్వానములేకనే తిరిగివత్తునని మహాత్ముడనెను.

„అయితే మరియిప్పుడు నాకు గత్యంతరములేదు. నా మనస్సు పనిచేయుటలేదు. నేను నాయకుడనుగా నుండుటచే ఫలితమేమియు కనపడదని తెలిసినతర్వాతగూడ నేనను నడిపించబూనుకొనునట్టి తెలివిమాలిన నాయకుడనుకాను నేను.”

తర్వాత ౧౯౩౪ మే నెలలో కాంగ్రెసువర్కింగు కమిటీయు అఖిలభారత కాంగ్రెసు కమిటీయు ఆమోదించినట్టియు, పార్లమెంటరిబోర్డు, నిర్మాణవిధానము, మున్నగువిషయములకు సంబంధించినట్టియు తీర్మానములను అంగీకరించవలసినదని చెప్పి స్వరాజ్యకాంక్ష ప్రతిపాదించగా సభ్యులు అంగీకరించిరి. వారిమూలముగాను ప్రతిపాదనను బలపరచిన తర్వాత సభలరగంటసేపు జరిగెను. మరల సభకూడినప్పుడు గాంధిగారు లేరు. సోషలిస్టుతరఫున కాంగ్రెసప్రవేశముపట్ల స్వరాజ్యముదూరమగునని ఆక్షేపణచేయబడెను. సోషలిస్టులు అన్సారిగారు కోరినప్రకారము సభలో అధికసంఖ్యాకుల అభిప్రాయము నంగీకరించుచునిరి.

సాంఘికసమస్యను పెంగపోటములేకుండ పూర్తిగ నిరాకరించవలసినదని మాలవ్యాగారు సవరణ నుపపాదించిరి. అన్సారిగారు విపులముగా ఆక్షేపణలకు జవాబిచ్చిన తర్వాత సవరణలన్నియు విరోధించబడెను. అసల్ప్రతిపాదనమునకు ౧౫౫మంది అనుకూలముగను ౩౦ మంది ప్రతికూలముగను వోటుచేసిరి.

౨౩ వతేది వర్కింగు కమిటీవారు నాలుగంటలు ఆలోచించి ఒకసభ్యునిద్వారా మహాసభలో ,నూలు వడికవలెను, ఖద్దరు ధరించుచుండవలెను, అని విధించునప్పుడు నూలురీయు గాంధిగారు సూచించినప్రకారము కాంగ్రెసునియమములో సవరణచేయునట్టియు నొక తీర్మానమును ప్రతిపాదించునట్లు చేయుటకు తీర్మానించిరి.

ఇప్పుడు అఖిలభారత కాంగ్రెసు కమిటీవారును,కాంగ్రెసు కార్యనిర్వాహకులును మాత్రము,ఖద్దరు విధిగాధరించుడు, విధిగా నూలువడుకుచుండవలెనని మార్పుచేయబడిన ది మహాత్ముడు కాంగ్రెసుసభ్యులందరును యిట్లాచేయవలెనని. మరికొందరు ఖద్దరునిర్బంధమే ఉండరాదనిరి. వర్కింగుకమిటీవారి ప్రస్తుతతీర్మానము రెండు దూరాభిప్రాయములకు మధ్యమము. దీనివల్ల అందరికిని సంతృప్తి ఉండునని కాంగ్రెసువారు సంతోషించుచున్నారు

సంస్థానములను ఎత్తివేయవలెను

అఖిలభారత సోషలిస్టుల తీర్మానము

అఖిలభారత సామ్యవాదులసభ బొంబాయిలో అక్టోబరు ౨౧నాడు మధ్యాహ్నము మూడుగంటలకు సమావేశమయ్యెను.

అఖిలభారతసామ్యవాదులసభ యొక్క విషయనిర్ణయ సభవారు అక్టోబరు ౨౦ తేది మధ్యాహ్నము సమావేశమైరి. నాలుగుగంటలకాలము, చర్చజరిగినమీదట విషయనిర్ణయ సంఘమువారు ఈక్రింది రెండుతీర్మానములు గావించిరి. సంస్థానాధిపతులు, భూస్వాములు, ప్రజలద్రవ్యము నపహరింపజాలరు నితరుల లేకుండచేయుట.

కాంగ్రెసు ఫిల్ముతీయుట

కాంగ్రెసు మహాసభ యింతవైభవముగ, బ్రహ్మాండముగ జరిగినదని జనులకు యిదియొకటని తెలుపుటకు యిందుమూలముగ బయస్కోపు ఫిల్ముకంపెనీలు కాంగ్రెసునగరము ఫిల్ము తియారుచేయుటకు పోటీచేయుచున్నవి. మహాసభలు అధ్యక్షునియు గాంధిగారిని ఎన్నిమేళ్లతోపడా, కాంగ్రెసు వర్కింగుకమిటీ ఫిల్ముతీయబడినవి. వర్కింగుకమిటీలోని చర్చలు రహస్యమని యెంచబడినందున వాటిని టాకీగా తయారుచేయుటకు సభ అంగీకరింపలేదు. కావున యీఫిల్ములన్నియు గూడ శబ్దరహితములుగనే యుండును. కాంగ్రెసునగరము మ వీలయినంతయెక్కువగా అన్నివైపులనుండి ఫిల్ములుతీయుటకు నేడుదయమునుండి ఫిల్ముకంపెనీలు కృషిచేయుచున్నవి

గ్రంథ పరిచయము

దత్తాత్రేయ నీలకంఠ పాండవజ్యోతిరమలజ్జగారి భారతీయముజ్ఞామిజంత్రీ సం౧౯౩౪ ఫసలిది మాకార్యాలయ మలంకరించినది. ఇందులో వానలుపడే తేదులు మరియుధరల హెచ్చుతచ్చులు విదర్శకముగాజూపించినారు. ఈపంచాంగము తెలుగు, ఉర్దూ, మహారాష్ట్రి, కన్నడభాషలందు దొరుకును. నిజాం సర్కారీ ఉద్యోగులు దీనినిమెచ్చుకొని ప్రతిగ్రామోద్యోగికి తహసీల్ నుండి గిర్దావర్లజర్యాన అమ్మించుచున్నారు. దీని వెల ౬ అణాలు. దొరుకుస్థలము భారతీయముజ్ఞామిప్రెస్సు, అఫ్జల్ గంజ్, కోఠ్ బంగ్లా, హైద్రాబాదు.

ఇండియాకు శ్రీ॥ శే॥ విఠల్భాయిగారి వీలునామా

శ్రీ॥ శే॥ విఠల్భాయిపటేలుగారు గతసంవత్సరము అక్టోబరు ౨౨వ తేదినాడు యూరోపులో మరణించినప్పటికి వారి ఆస్తి రూ. ౧౩౩౧౭౬-౬-౧౧ లుండెను. అందులో కనిష్ఠసోదరునికి మేనల్లునికిని కొంతఆస్తి వ్రాసియిచ్చిన తర్వాత, మిగిలిన రూ ౧౧౯౦౦౦ లను విఠల్భాయిగారు యిండియాదేశముయొక్క రాజకీయోద్ధరణకై సుభాసు చంద్రబోసుగారిచేగాని, వారు కోర్కెనుమతియొవరిచేగాని, సుభాసుబోసుగారు నిర్ణయించిన ప్రకారము వినియోగించబడవలసినట్లు ఏర్పాటుచేసినారు. ముఖ్యముగా పరదేశములలో యిండియాతరఫున వాస్తవమును వెల్లడిచేయుటకు ప్రచారముచేయుటకై ఆద్రవ్యమును వినియోగించిన మంచిదని విఠల్భాయిగారు సూచించినారు.

విఠల్భాయినిగూర్చి మహాత్ముని ప్రశంస

౧౯౩౩ అక్టోబరు నెల ౨౨ వ తేదీనాడు శ్రీయుత విఠల్భాయిపటేలుగారు యూరప్పులో కీర్తిశేషులైరి. కాబట్టి మొన్నటి అక్టోబరు ౨౨వ తేదినాడు వారి మొదటి సాంవత్సరికము జరుగవలసినరోజు. ఆనాడు బొంబాయిలో అజదుమైదానములో బ్రహ్మాండమైనసభజరిగెను. ఇపుడచ్చట కాంగ్రేసుమహాసభ జరుగుటచే, అందు పాల్గొనుటకై వచ్చియుండిన కాంగ్రేసునాయకులందరును అజదుమైదానములోనిసభలో కీర్తిశేషులైన విఠల్భాయిగారి గుణగణములనుగూర్చి అధికముగా స్తుతించిరి. సుమారు ౩౦౦౦౦ మంది జనులు ఆసభకువచ్చియుండిరి. ఉపన్యాసములనిచ్చిన నాయకులలో గాంధిమహాత్ముడును, 'సరిహద్దురాష్ట్రపు గాంధి' యను పేర ప్రసిద్ధిజెందిన ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ గారును, సి. రాజగోపాలాచారిగారును, సయ్యద్ మహ్మదుగారును, సర్దార్ సర్దుల్ సింగుగారును గలరు.

"శాసనసభా విషయములనుగూర్చి తెలివిలో విఠల్భాయిపటేలుగారిని మించినవారెవరును లేరు. ప్రజాపక్షమును సంరక్షించుటకై శాసనసభలో పటేలుగారు అధికారవర్గముతో సల్పినపోరు చిరస్మరణీయముగనుండగలదు. పటేలుగారికి శాసనసభలోచేరి అధికారవర్గముతో పోరాడుట యిష్టమత్తమైనను దేశమాతపిలుపురాగానే వారుశాసనసభను వదలుటకు వెనుకాడలేదు." అనిడాక్టరుఅన్సారిగారు పొగడిరి.

తర్వాత గాంధిమహాత్ముడుపన్యసించెను. గాంధిమహాత్ముడుపన్యసించునని తెలియుటచేత అంతగొప్పజనము సభకువచ్చియుండెను. కాని ఆరోజు యితర కర్తవ్యములనేకములుండుటవలనను, మరియు మౌనవ్రతపుదినమగుటచేతను మహాత్ముడు సభలో పాల్గొనదలచుకొనలేదని సభలో తెలిసినతర్వాత సభకువచ్చినజనులు అసంతృప్తులైరి. అందువల్ల సభ నేర్పాటుచేసిన నాయకులు తుదకు మహాత్ముని యెట్లో ప్రాథేయపడి పిలుచుకొనివచ్చిరి.

మహాత్ముడు ౧౯౧౯ లో తాను విఠల్భాయి పటేలును కలిసికొనినప్పటి సమాచారమును జ్ఞప్తికిదెచ్చి యిట్లుచెప్పెను. "దేశీయదాస్యవిమోచనమునకై అవలంబించదగిన పద్ధతినిగూర్చినాయభిప్రాయము భిన్నములైనను మాకిరువురికి ఒకరిపైనొకరికి ద్వేషభావములేదు. శాసనసభా విషయములలో విఠల్భాయిపటేలుగారిని మించినవారు లేరు. దేశమాతపిలుపురాగానే వారు శాసనసభాధ్యక్షపదవిని వదలి సంతోషముతో కారాగారమును స్వీకరించిరి. పటేలుగారి మార్గమునేయనుసరించినచో మనము గమ్యస్థానమునకు మఱికొంతచేరువలోనుండగలము." విఠల్భాయిగారు శాసనసభాధ్యక్షులుగా సంపాదించిన దానిని దేశహితార్థమై యేవిధముగ ఖర్చుపెట్టినదియు మహాత్ముడువివరించెను.

మహాత్ముడు సభనుండి లేచిపోవునప్పుడు జనము జయఘోషములతో వారిమోటరుకారువెంట చాలదూరము అనుసరించెను.

సభలో పలువురు విఠల్భాయిగారి శాసనసభా నాయకత్వమును ఆదర్శప్రాయముగా పొగడుచు బొంబాయిలోని పోటర్జనందరిని మరల యిపుడు కాంగ్రేసువారు శాసనసభలో కార్యక్రమమును సాగించుటకై తోడ్పడవలసినదని సందర్భానుసార ప్రస్తావముజేసిరి. ముఖ్యము ఇట్టి వాదమును, అన్సారిగారు బలపరచినపుడు సభలోనివారందరు తమఆమోదమును సూచించు ఉత్సాహ కలకలముగానించిరి. శాసనసభవల్ల ప్రయోజనములేనిచో, మరల ఆరంగమునుండి బైటికిరావచ్చునని అన్సారిగారు చెప్పిరి.

రూ॥ ౪౫౦౦౦౦ వెలగల బుద్ధవిగ్రహము

కొలంబో, అక్టోబరు ౧౪.—

నిన్న రాత్రి పియాగళ్లో ఇంబోధ విహారమువద్ద ప్రజలకుచూపబడిన పవిత్రమైన ప్రాచీన బౌద్ధవస్తువులలో భారత బంగారముతో చేయబడిన బుద్ధ ప్రభువు విగ్రహము కూడ నుండెను.

విలువకొనినట్టు ఆబుద్ధవిగ్రహమున్నది. అది [illegible] బరువుకలది రూ ౪౫౦౦౦౦ విలువగలిగి యున్నది. [illegible] సింహళపూర్వము ఈవిగ్రహము ఇండియానుండి యిచ్చటికి తేబడెను.

అన్తర్జాతీయమున ఒకటే

విశ్వభారతియొక్క మూలసూత్రము

రవీంద్రనాథుని ఉపన్యాసము

రవీంద్రనాథ టాగూరుగారికి అక్టోబరు ౧౨వ తేదిని [illegible] పౌరులు మద్రాసులో [illegible] స్వాగతపత్రికను సమర్పించిరి దానికి రవీంద్రనాథు [illegible] యిట్లనిరి:—

చరిత్ర ప్రారంభమునుండియు జాతులసమస్య యుండి దూపరిష్కరింపదగిన వాటిలో నొకగొప్పసమస్యగా నుండెను. వివిధవర్ణము [illegible] వివిధమతములవారును [illegible] దేశములో ఒకరినొకరు [illegible] ఇట్టుభిన్నులను సంబంధమేర్పడెను. దీనివల్ల వారిలో పరస్పరము సంఘర్షణలేర్పడెను [illegible] అందరును శాంతించి ఒకరినొకరు సహించునట్టికలము [illegible]

[illegible] సాధనముల [illegible] అనగా [illegible] విదేశీయరాజ్యాంగములనుచూచి [illegible] రాజ్యాంగముచేగాని [illegible] మానవుడు మానవుడు ఒకడేయని [illegible] విద్యనుండి [illegible] సత్యము గ్రహింపజేయుచున్నాము. [illegible] కార్యమును సాధించుటకు [illegible] సత్యమును గ్రహించకల్గినా [illegible] విశ్వభారతియొక్క ఆదర్శము

దేశసేవకై కష్టమనుభవించినవారి పోషణ

రాజకీయకారణములచే శాసనోల్లంఘనము [illegible] కాంగ్రెసు [illegible] ప్రజలపైనున్నది [illegible] అక్టోబరు ౧౨వ తేది [illegible] మద్రాసులో [illegible] చెప్పెను. అట్లుపోషించుటవలన దేశసేవాబుద్ధి త్యాగబుద్ధి [illegible] ప్రోత్సాహము [illegible] రాజకీయకారణములచే [illegible] బహిరంగసభ జరుపబడెను.

బ్రిటిషువారికి నెరసిన వెంట్రుకలపై మోజు

ఈమధ్య బ్రిటిషువారిలో ఒక [illegible] ఇప్పుడు [illegible] వెంట్రుకలుండుట అందమనివారు తలచుచున్నారు. ఇదివరకు బ్రిటిషు స్త్రీలు [illegible] వెంట్రుకలను రంగులు వేయుటకై [illegible] ద్రవ్యమును ఖర్చు వేయుచుండిరి. ఇప్పుడు వెంట్రుకలను [illegible] ద్రవ్యము [illegible] నెరయుచున్న వెంట్రుకలుగల స్త్రీలు [illegible] తొందరపడుచున్నారు

స్త్రీలకు మేజస్ట్రేటు అధికారము నొసంగుట

లక్నో, అక్టోబరు ౧౪

అక్టోబరు ౧౪వ తేదినుండి యుగ్గు స్త్రీలకు రెండవతరగతి మేజస్ట్రేటు అధికారము నొసంగి బాలికలనేరములను విచారించుటకు [illegible] గించెదరు. ఈరాష్ట్రమున స్త్రీలకు మేజస్ట్రేటు అధికారము నొసంగుట కిదే ప్రథమము.

మహాత్ముడు కాంగ్రెసునుండి వైదొలగుటకుగూఢకారణము

బొంబాయి, అక్టోబరు ౧౪—

గాంధిగారు భారతదేశపు పెట్టుబడిదారులను తీవ్రముగా వ్యాడలకొట్టెదరని ప్రస్తుతము వారు నాయకులతో జరుపుచున్న సంభాషణలను బట్టి తెలియగలదు. పోయినమాసము నెలనుండి గాంధిగారు ప్రత్యేక కార్యక్రమమును గూర్చి ఆలోచించుచు కొద్దిగ నేడు మిత్రులకు తెలిపిరి. గ్రామపరిశ్రమలసంఘములను స్థాపించుటకై వారు భారతదేశమంతయు సంచారముచేయుటకు కూడ సర్వసిద్ధముగానున్నారు. గాంధిగారు డా॥ అన్సారిగారు, డా. బి.సి. రాయిగారలను, బిల్లపురపం చదారగచేయుటచే అందలిసారము [విటమినులు] ఎంతతగ్గిపోవుచున్నది? బియ్యము యంత్రములలో దంచుటవలన ఎంతసత్తువతగ్గిపోవును, అని ప్రశ్నించి అందరికిఆశ్చర్యముకలిగించిరి. దేశీయుల ఆరోగ్యముచెడగొట్టి గ్రామస్థులపనులను పోగొట్టుచున్న చక్కెరబియ్యపు మరల వంటివరిశ్రమలపై గాంధిగారు దాడిసలుపనున్నారు.

తాను మొదట ఖద్దరురాట్నము ఉద్యమము ప్రారంభించినపుడు ప్రతికూలముగ నున్నట్లే, ప్రారంభమునందు యీకార్యమునకుగూడ తీవ్రప్రతికూలత యుండునుగాని, చివరకు చరఖా సందేశమువలెనే యీపరిశ్రమల సందేశము గూడ దేశమంతటవ్యాపించి ప్రచారమగునని గాంధిగారునమ్ముచున్నారు. పరిశ్రమలతో జోక్యముకలవారు పలువురుతనను నిందించి, దేశాభివృద్ధినిరోధించుచున్నట్లు తలచెదరని వారుభావించిరి. తనఆర్థికసూత్రములయెడ ధనాధికులకుండు ప్రతికూలత కాంగ్రేసు రాజకీయముల పైకి ప్రసరించకుండుటకే, గాంధిగారు కాంగ్రేసునుండి విడిపోదలచినారు. కాంగ్రేసు రాజకీయకార్యక్రమము తన కార్యక్రమపు ఒడిదుడుకులవలన అవరోధింపబడకుండుటకే వారు కాంగ్రేసును వీడదలచినారు. వేరుపడినను కాంగ్రెసు కార్యవర్గమునకు గాంధిగారు సర్వదాతోడ్పడుచుందురు; అవసరము వచ్చినపుడు నాయకత్వముగూడ వహింపసిద్ధముగనుందురు.

గాంధిగారు తానునిజమైన సాంఘికసేవకుడనని ప్రకటించుచు, గ్రామపరిశ్రముల పునరుద్ధరణయందు యువజనులను చేరవలయునని కోరుచున్నారు.

ఆంధ్రపత్రిక.

మహకమ నిజామత్ ఆబ్కారి ముల్కె సర్కారె ఆలి

ఇష్తెహార్

దీనివల్ల తెల్పబాయుటం ఏమనగా హైదరాబాదు ఆబుకారి ఖల్లా వ సికింద్రాబాదు వ జిలేనుభక్, అత్రాపుబల్దా మహబూబ్‌నగర్ తాలూకా [illegible] నగిర్ వ పట్టి బీకటు రాజంపాట వ మా[illegible] మెదక్ తాలూకా కామారెడ్డి వ యెల్లారెడ్డి జిలా నిజామాబాదు వ వరంగల్, కరీంనగరములో మద్రాసుసిస్టము జారిఅయ్యియున్నది కావున తేల్పా [illegible] యింతిజాము అయితే మద్రాసు సిస్టముపైన అయినదో ఒకవేళ అవ్వారులలో నంబర్లు వేయకుండ గీయుటము విషయమయ్యె యెవరైన మొకూబరిచేసినట్టు అయితే మొకూబరుకు ఆరేకొనాలో నగదు హిస్సా (౧౦౦) రూపాయిలవరకు యినాముగా యివ్వబడును.

ఆమొకూబిరు దరుఖాస్తు మొకూబరిలో పూర్తిపేరు మరియు గుంటిపేరులేక నర్వినెంబరు వ్రాసి టప్పారజిస్ట్రీలో మొహతిమము జిలాకు లేక మహకమా నజానతుకు పంపవలెను. సదరు దరుఖాస్తులో యెన్నిరోజులనుంచి గీస్తున్నది లేక గీయుటము అయ్యియుంటే యెన్నిదినములు అయినది నరాహాతు చేయవలసినది. మొకూబరి చేసేవాని పేరు రహస్యముగా వుంచబడును. యెవ్వరికిని తెలియచేయబడదు.

మదద్‌గారి నాజిము ఆబ్కారి.

"ఇండియాలో మలేరియావలన లక్షలకొలది జనులు మరణించుచున్నారు"—

౨౮ జులై ౧౯౩౮ నాటి
"ట్రిపికల్ జర్నలు పత్రిక"

ప్రసిద్ధ నాయకులును, డాక్టర్లును ఏమి చెప్పుచున్నారో చూడుడు:—

బీహారు సెంట్రల్ రిలీఫు కమిటీ
(వైద్యశాఖ)
మోతీహారి
తారీఖు ౧౭ సెప్టెంబరు ౧౯౩౪
మెసర్సు. ఏ. అమీన్ అండుకో,
౧౧౪, ఫ్రియరోడ్డు, కార్నాకు బందరు,
బొంబాయి నెం 3. వ.

అయ్యా,
బీహారు సెంట్రల్ రిలీఫ్ కమిటీయొక్క వైద్యశాఖకు తమరు కొన్ని అంటిమలేరియా గుళికల స్టాకును పంపినారు.

వీటిని నేను ఉచితముగా నా సహాయకులకు పంచిపెట్టుటయే గాక, మలేరియా చికిత్సలకై స్వయముగా కూడ ఉపయోగించి చూచినాను.

ఆగుళికలు అనేకవిషయములు. తీక్ష్ణమైన రక్తపు జ్వరములోను, అంతర్గతజ్వరములోను మూడురోజులలోనే జ్వరవృద్ధిని నిలిపివేసినవని మీకు నేను సంతోషముతో తెలుపుచున్నాను. దీర్ఘకాలమునుండి బాధించుచున్న మలేరియా జ్వరములు కూడ ఈమందుకు లొంగినవి.

ఈగుళికలు నాకు సంపూర్ణతృప్తి కలిగించినవి.

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారి యునాని వైద్యశాల (హరిబావులి) శాఖనుండి వచ్చినపత్రమునకు తర్జుమా
నెం. ౧౭౯ గా. తేది 3 ఫర్వర్ది ౧౩౪౩ ఫ.
ఫ యునాని దవాఖానా శాఖయొక్క ముద్ర
ఇందువల్ల సర్టిఫికేటు ఇచ్చుటయేమనగా, ఏ అమీను అండుకంపెనీ వారి అంటిమలేరియా గుళికలు రోగులకు మలబద్ధకవిషయమై జాగ్రతవహించిన తర్వాత వాడబడినవి; ఈగుళికలు చాలామంచివిగా కనబడినవి. అంతే
దస్తఖతు/— మహామద ఘయాసుద్దీను ఖాను
ఇన్స్పెక్టరు. షిఫాఖానా యునాని, హరిబావులి
మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము.

౪ ఫర్వర్ది ౧౩౪౩ ఫసలీ
హైదరాబాదు (దక్కన్)
నేను అంటిమలేరియా మాత్రలను నా సేవకులలో ఒకరిచేతను, నాకుటుంబములో ఒకరిచేతను ఉపయోగించునట్లు చేసితిని.
ఇద్దరికిని మేలుఅయినది. ఈమాత్రలు మలేరియాజ్వరములో తప్పక మంచిగుణమునిచ్చును. అందులో క్వినైను కలిసియున్నది. అవుంగులో దానిగుణములుచాలవరకు శుద్ధిచేయబడినవి కాబట్టి భయము లేదు.
దస్తఖతు/-మహామ్మద్ బాకర్
మెహతేమీం. యునాని డిస్పెన్సరీ

ముజఫర్పూరు
౧౧-౭-౧౯౩౪.
ఏ. అమీను కంపెనీవారికి
౧౪౪, ఫ్రియరోడ్డు
బొంబాయి.
బీహారు సెంట్రలు రిలీఫుకమిటీయొక్క వైద్యశాఖకు మీరుపంపిన అంటిమలేరియా గుళికలవలన మంచిగుణము కనిపించినది. కొన్ని విషయములలో ఈగోలీలు క్వినైనుకంటె మంచివని అనేక జిల్లాలనుండి చాలమంది తెలిపినారు. మా ప్రాంతములలో ఈగుళికలను విశేషముగా అడుగుచున్నారు గాన, దయయుంచి మరికొన్నింటిని పంపగలరు.
తమ..........
వైద్యసహాయ, ఆరోగ్య రక్షణశాఖ
బీహారు సెంట్రలు రిలీఫు కమిటీ

కట్టెల్మండి, హైదరాబాదు (దక్కన్)
౧౩ అక్టోబరు ౧౯౩౪.
మెసర్సు అమీన్ కంపెని
౧౧౪ ఫ్రియరోడ్డు, కార్నాకు బందరు,
బొంబాయి.
అయ్యా,
మీ హైదరాబాదువిజంటు వీరలకు పంచిపెట్టుటకై నాకు మీ అంటిమలేరియా గుళికలసీసాలను అనేకములను ఇచ్చినారు. మలేరియాచే బాధపడుచుండు వారు దానిని ఉపయోగించినచో మంచిఉపయోగము కలదని చెప్పినారు. దీర్ఘకాలము నుండి బాధించు మొండిమలేరియాకుకూడ నేను వాటిని ఉపయోగించి చూచినాను. వాటిఫలితము అద్భుతముగనున్నది.
అది అద్భుతమైన భారతీయౌషధమనియు, అన్నివిధముల క్వినైనుకంటె శ్రేష్ఠతరమైనదనియు, నేను చెప్పగలను. సాధారణ జ్వరములలోకూడ అది మంచిఫలము నిచ్చును. ఇటువంటి నిరుపద్రవకరమైన మంచిమందులు కావలెనని జనులలో చాలమందికి ఇప్పుడు మీమందును కనిపెట్టినవారిని అభినందించుచున్నాను. ఇక్కడిజనులు ఈమందును అధికముగా కొనుచున్నారు.
దస్తఖతు/. నిరాజాల్ హసన్ ప్లీడరు హైకోర్టు వకీలు
హైదరాబాదు కాంగ్రెసుకమిటీ ఉపాధ్యక్షుడు
ధరలు
౧ అమీనుగారి అంటిగనోస్పెసిఫిక సీసా ౧కి
పాలీ రూ. ౫-౦-౦
౨ అమీనుగారి అంటిమలేరియా టిక్కీలు సీసా ౧కి
పాలీ రూ. ౧-౪-౦
3. అమీనుగారి అంటిమలేరియా మెంటల్ క్రీము
ట్యూబు ౧కి పాలీ రూ. ౦-౧-౬

వ్యాసరచన, తర్జుమాలశాఖ. ఉస్మానియావిశ్వవిద్యాలయము.
మ. ఘ. వ. నిజాంరాష్ట్రము. హైదరాబాదు (దక్కన్)
౩౬-౬, మెహబూబ్‌మండియ. ౪. ఫర్వర్ది ౧౩౪౩ ఫ
నేను "అంటిమలేరియా" మాత్రలను స్వయముగా నుపయోగించినాను నాయింటిలో మరికొందరిచేతను ఉపయోగింపజేసినాను ప్రత్యక్షముగా దాని ఉపయోగములను పరీక్షించిన తర్వాత నేను ఆ మాత్రలు మలేరియా నివారణలో క్వినైనుకంటె ఎక్కువపనిచేయునవని నొక్కిచెప్పగలను వాటిలాభములలో అన్నిటికంటె గొప్పది ఏమనగా, క్వినైనువలె అది నోరెండుటవేయుట కలిగించుటయు, చెవులలో గడియలు మొదలగు నష్టములను కలుగించదు. దస్తఖతు— ఏ. హసన

అబు హైసాన్కి. హౌంటుబరు
రాజపుటానా, ౩౧-౭-౩౪
అయ్యా,
మీ అంటి మలేరియా గుళికలు అద్భుతములు.
మీ విశ్వాసపాత్రుడను
దస్తఖతు/— (మిసర్సు) జి ఎచ్ హాప్కింగు

హాలీక్లిసస్సు, ౨౩-౭-౩౪
ఏ అమీన్ అండుకో వారికి,
బొంబాయి.
అయ్యా,
నేను ముజఫర్పూరులో బీహారు సెంట్రలు రిలీఫు కమిటీపక్షమున వైద్యాధికారిగా పనిచేయుచుండినపుడు నేను మీ అంటి మలేరియాగుళికలను ఉపయోగించి చూచితిని. వాటివలన మంచిగుణము కనపడెను.
మలేరియావలన బాధపడుచున్నవా డెవడు నాకు కనపడినను నేనతనికి ఈమందు నుపయోగించుటకు గట్టిగా సిఫారసుచేయగలను
తమ,
దస్తఖతు/
యం. బి. బి యస్.

అప్పుడప్పుడు వచ్చు జ్వరమును ఆపుటకు

స్త్రీలకు, పురుషులకు, శిశువులకును అది

నిజముగా ఒక వరప్రసాదము

అని మేము చెప్పుచున్నాము.

ఏలనగా

పనిచేయుటలో అమీనుగారి అంటిమలేరియా గుళికలు క్వినైనుకంటెకూడ తప్పక గుణమిచ్చును జ్వరమును తగ్గించుటలో ముఖ్యముగా అన్నివిధముల మలేరియా జ్వరమును పోగొట్టుటలో అవిచాల తృప్తికరముగ పనిచేసినవి.

ఈ స్పెసిఫికుమందులో గులాంచా, చిరెటా, నీమ్, ఫాక్సీర్, కార్డామెంసెమినా, సింకోనారబ్, కార్బ— మొదలగు నిరుపద్రవకరములైన ఓషధులు చేరియుండుటచే స్త్రీ, పురుషులును, శిశువులును దానిని నిర్భయముగా ఉపయోగించవచ్చును. ఇచ్చుటవలన చెముడుపుగలుగునను భయముగల సందర్భములలో దానిని తప్పక ఉపయోగించవచ్చును.

ఈగుళికలలో ఆర్సెనిక్, స్ట్రిక్నిను, అకొనైటు మొదలైనవేవియు చేరలేదు. వెల ౧౦౦ గోళీల 'స్టాండ'ర్డంటికి పాలీ రూ.౧-౪-౦లు (ప్యాకింగు ఛార్జీలు, టప్పాఛార్జీలు వేరే)

మీ ఆర్డరు రాగానే, ఒకబుడ్డినికూడ మీయింటికి పంపగలము.

ఒకడజను అంతకంటె పైబడిన సంఖ్యగల సీసాలకు ఆర్డరిచ్చుచో ప్యాకింగు, టప్పా ఛార్జీలు మేమేభరింతుము.



నోటు — డాక్టర్లకు, మిషనులకు, ఫ్యాక్టరీలకు, ఆసుపత్రులకు, ధర్మసంస్థలకు కోరినచో ఉచితముగా నమూనాలు పంపబ

సంకోచము వలదు అమీనుగారి అంటి మలేరియా గుళికలకై మీ ఆర్డరును

అమీను అండుకో.; ఆమోఘ ఔషధములను తయారు చేయువారు అర్జున వారు

టెలిగ్రాం "అమీన్కో"
కెమిస్ట్రీటు, బొంబాయి,

౧౧౪ ఫ్రియరోడ్డు, కార్నాకు బందరు, బొంబాయి 3.
వారికి పంపుడు.
టెలిఫోన్ నెం. ౨౦౪౧౧ / ౪౨౪౩౭

బ్రాంచి:— హమీద్ అహమ్మద్,
యక్సెల్సియర్ బిల్డింగు, హైదరాబాదు, (దక్కన్)

సంస్థాన వార్తలు

ఆల్వారుసంస్థానము సంస్కృతపాఠశాలల స్థాపించుట

ఆల్వారుసంస్థానములో నాల్గు సంస్కృత పాఠశాలలను ఒక సంస్కృతకళాశాలను స్థాపించనున్నారు. పూజారిలకు యిందుశిక్షనొసగుదురు. జయపూరులోని "ప్రవేశిక ఉపాధ్యాయ శాస్త్రి" పరీక్షకును, ఆచార్యపరీక్షకును విద్యార్థులను తయారుచేయుదురు,

కపుర్తలలో ఆందోళనను నిరసించుట

కపుర్తలలో ప్రభుత్వమువారికి విరుద్ధముగా చేయబడుచున్న ప్రచారము సరియైనదికాదని ఆరాష్ట్రమందలి సర్వపక్షమహాసభ యొకటి సమావేశమైతీర్మానించెను. కొందరు రాయబారులు యిట్టిసంస్థానప్రభుత్వవిరుద్ధప్రచారము చేయువారిపై చర్యగైకొనవలసినదని ప్రధానమంత్రిగారివద్దకు పోయి మొఱపెట్టుకొనిరి.

కపుర్తలమహారాజుగారు తాము సంస్థానముతిరిగివచ్చునంతవరకు ఫగ్వారాగల్పానుగూర్చి చేయదలచుకొన్న సభను ఆపియుంచవలసినదని ఆజ్ఞయిచ్చినారు.

కాశ్మీరపత్రికలకోపము

కాశ్మీరసంస్థానమందలి పత్రికాధిపతులు ఒకచోటసమావేశమై ప్రభుత్వమువారు బైటి పత్రికల ప్రతినిధులకు యిచ్చుహక్కులను తమకు యిచ్చుటలేదని తమకోపముదెల్పిరి.

జీవహింసా నిషేధము

బరవానీసంస్థానములో అసలుఅధిపతి పసితనమున నండుటచే పరిపాలకవర్గ మొకటి అసలుఅధిపతితిరపున రాజకార్యముల నిర్వహించుటకు యేర్పాటుచేయబడియున్నది ఈ పరిపాలకవర్గమువారికి సంస్థానమునందు పలువురివద్దనుండి జీవహింసను నిషేధించుశాసనము చేయవలసినదని జాబులువచ్చినవి. అందుపై పరిపాలకవర్గమువారు అట్టిశాసనమును అనుమతించినారు.

పరదాస్త్రీలకు కోర్టులో ప్రత్యేకపుటేర్పాట్లు

గ్వాలియర్ సంస్థానములో న్యాయస్థానములందు పరదాస్త్రీలు సాక్ష్యమిచ్చుటకై ప్రత్యేకమైన సౌకర్యములు యేర్పాటుచేయబడినవి.

తనఖాలకోత

చర్ఖారీ సంస్థానపుమహారాజాగారు అధికదుస్థితినుండి ప్రజలను సంరక్షణము నొసగుటకై ప్రభుత్వపుఖర్చు తగ్గించు ఉద్దేశముతో అధికార్లజీతములలో తాత్కాలికముగా నూటికి ౧౫ వంతున కోతను అమలుపరచుటకు ఆజ్ఞయిచ్చినారు.

సంస్థానపు సేవా హక్కుల తీర్పు

సంస్థానముల సేవలలో గొప్పఅధికారుల పదవులను స్వీకరించువారికి తీర్పుదనిచ్చుటకై ఆశ్వారుసంస్థానములలో ఈ అక్టోబరు ౧వ తేదిన పనిప్రారంభింపబడినది. హైదరాబాదు సంస్థానమునుండియు, కాశ్మీరసంస్థానమునుండియు, యిట్టే పాటియాల, కపుర్తల, భోపాల, జయపూరు, జోధపురము, భరతపురము మొదలగు నితరసంస్థానములనుండియు సైనికాధికార్లు ఆళ్వారుకు వచ్చి ఈ శిక్షణములో పాల్గొనుచున్నారు.

ఇందూరులో ముల్కీల కష్టాలు

ఇందూరుసంస్థానములో ఆర్థికదుస్థితియను పేరుతో ముల్కీ వుద్యోగు లనేకులు పదభ్రష్టులుచేయబడినారు. ఆ సంస్థానములో నుద్యోగముచేయు విదేశీయులు ఒడంబడికకాలము ముగిసిపోయిన తరువాతకూడ ఆ యుద్యోగములందే వుంచబడుచున్నారు వారి వుద్యోగకాలము పొడిగించబడుచున్నది, విదేశీయులకు ప్రధానమంత్రికి వారందరు యిష్టులగుటచే ముల్కీలు స్థానభ్రష్టులగుచున్నారని ప్రిన్సిలీయిండియాపత్రిక తెలుపుచున్నది. ఆ పత్రికయిచ్చిన కొన్ని యుదాహరణము లిట చేర్చుకొనుచున్నాము.

లాలానంధులాలు ఢిల్లీవాడు. ఇందూరుప్రభుత్వపు విదేశసంబంధముల శాఖమంత్రికి కార్యదర్శి. ఇందూరుసివిల్ సర్వీస్ నిబంధనలప్రకారము ఆయన ౧౯౩౫ లో వుద్యోగమునుండి విరమించుకొనవలసినమాట. కాని వారిప్పుడు వుద్యోగమునందు మాత్రమే యుండుటగాక ౧౯౩౩ నూర్పినుండి రెసిడెన్సీ వకీలుగాకూడ పనిజేయుచున్నారు. ఇదివరకు ఆయనజీతము రూ. ౫౦౦ లు చేయబడినది. ఇంతియెగాక యీలోగా వారికి సహాయముగా పనిజేయుటకై నెలకు రూ. ౬౦౦ లు జీతముపై మరియొకరు రప్పించబడినారు. ౧౯౨౮ లో విదేశసంబంధముల కార్యదర్శికిని, రెసిడెన్సీవకీలుకును కలిపి రు. ౭౦౦ లు మాత్రమే యివ్వబడుచుండెనట. ఇప్పుడు మొత్తము రు. ౧౧౦౦ లు చేయబడినది. ముల్కీలకే వుద్యోగము లివ్వవలెను. అను నియమముగూడ త్రోసివేయబడినది.

కాశ్మీరము శాసనసభ ప్రారంభము

మహారాజుగారి ప్రారంభోపన్యాసము

అక్టోబరు ౧౭వ తేదినాడు శ్రీనగరములో కాశ్మీరశాసనసభలో మహారాజుగారు ప్రారంభోపన్యాసమొసగిరి. సభకు అధ్యక్షుడగు ప్రధానమంత్రి, శాసనసభ్యులు, అతిథులు పలువురు విచ్చేసిరి రాత్రి ౧౧-౩౦ గంటలకు సభప్రారంభమైనది. మహారాజుగారురాగానే ౨౧ ఫిరంగులను ప్రేల్చిరి. జాతీయగీతములు పాడుచుండగా రాజు హాలులో ప్రవేశించి కనకసింహాసనమున ఆసీనులైరి. మహారాజుగారు ఈ క్రిందివిధముగా ఉపన్యసించిరి:—

"గ్రామపంచాయితీలు మొదలుకొని శాసనసభవరకు ప్రజాప్రతినిధులు పరిపాలనావిధానమున సాయపడుచున్నారు. సంస్థానాభివృద్ధికి మీరు సర్వశక్తుల సాయపడవలెను. ప్రజలపట్లను, పాలకులపట్లను మీరు మీవిధిని నెరవేర్చవలెను. సంస్థానమున సాంఘిక వైషమ్యములు అంతరించిననేకాని శాంతిచేకూరదు. శాసనసభలో ఆవేశపరులై పోటీకివచ్చినట్లు వాగకూడదు. శాంతముగా యోచించి, ప్రజలక్షేమ సౌభాగ్యములకు అనుకూలించు సలహాలనే యొసంగవలెను."

సభాప్రారంభోత్సవమును జరిపి రాజుగారు హాలునువిడిచి యూరేగుచు వెడలిపోయిరి.

హిందూ మహారాజు మహమ్మదీయ ప్రజలపై చూపు అనురాగము

ఢోల్పూరు సంస్థానజనసంఖ్య ౨౫౪౯౮౬. అందులో ముసల్మానులు ౧౬౭౮౩ మంది. అనగా నూటికి ౭ మందిగూడలేరని యర్థము. అయితే సంస్థానోద్యోగములలో నూటికి ౨౫ ముసల్మానుల చేతులలోనున్నవి. పోలీసు సైనికశాఖలలో వారిసంఖ్యయెక్కువ. మహమ్మదీయుల మతసంబంధములగు ఉత్సవములలో తుపాకులధికముగా కాల్చుదురు. అనేకమసీదులు ఇతరమహమ్మదీయ సంస్థలు ప్రభుత్వవ్యయముచే భరింపబడుచున్నవి. మహమ్మదీయుల పండుగలలో వారి ఉత్సవములను వైభవముగ జరుగునట్లు చేయుటకై సంస్థానపుబ్యాండు, సంస్థానపు కాల్బలము మొదలగునవి సంస్థానముచేతనే సప్లైచేయబడును.

అనియొకరు ప్రిన్సిలీయిండియా పత్రికకు వ్రాసినారు.

మైసూరులో నిర్బంధ సెకండరీ విద్య

మైసూరు ప్రభుత్వముయొక్క విద్యాశాఖవారు నిర్బంధప్రారంభవిద్యయందు జయముపొందినారు. ఇప్పుడు నిర్బంధ సెకండరీవిద్యను దలపెట్టినారు ఈ మధ్య మైసూరునందు ఒక సభ జరిగినది. అందు మైసూరువిద్యా శాఖాధ్యక్షుడు దీర్ఘమైన ఉపన్యాసముచేయుచు పాశ్చాత్యదేశములలో మొదట నిర్బంధప్రారంభవిద్యపై మొక్కవపట్టుబట్టి ప్రభుత్వములు దాని వ్యాప్తికై పాటుపడెననియు, ఇప్పుడు ఆ ప్రారంభవిద్య జయముపొందగానే ఆ దేశముల ప్రభుత్వములు నిర్బంధ సెకండరీవిద్యకై పట్టుబట్టెననియు చెప్పిరి. ప్రస్తుతము మైసూరు ప్రభుత్వమువారుగూడ తమ నిర్బంధ ప్రారంభవిద్యా విధానములో జయము పొందిరనియు, అందువల్ల నిర్బంధ సెకండరీవిద్యను వ్యాప్తిచేయుటకై తలపెట్టినారనియు చెప్పిరి.

సెకండరీ విద్య హెచ్చుచేయుటకు ప్రభుత్వమువారు ఉన్నతపాఠశాలలను హెచ్చుచేయవలసియున్నదనియు, ప్రస్తుత ఆర్థికదుస్థితి పరిస్థితిలో యిందులకగు ఖర్చునంతయు ప్రభుత్వమువారు భరింపజాలరనియు, కాబట్టి ఖాన్గీపాఠశాలలకు ప్రోత్సాహమిచ్చి విద్యావ్యాప్తి చేయదలచినారనియు చెప్పిరి. విద్యావిధానమందు చేయదలచిన యితరమార్పులేవనగా మాతృభాషలో ఉన్నతవిద్యనుగూడ నేర్పుట, సెకండరీ విద్యలో వృత్తివిద్యలు నేర్పుటకేర్పాట్లుచేయుట.



ప్రకటన.

యిందుమూలముగా మీకు తెలియజేయునది యేమనగా జి. సత్యనారాయణగారు, స్పెషల్ రిప్రజెంటటివ్, సికింద్రాబాద్. వారిని కంపెనీ సెర్విసెస్‌నుంచి ౧౫-౭-౩౮ నుంచి తీసివేయడమైనది గనుక కంపెనీ సంబంధమైన వ్యవహారములు వారితో జరుపుటగాని, కంపెనీ సంబంధమైన ద్రవ్యము వారికి యిచ్చుటగాని చేయకూడదు.

బి. నరసింహాం,
మేనేజరు.

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు: — „మేనేజరు గోలకొండపత్రిక” హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy